Regd. No. H. NL. 18. 12 పేజీలు 75 పైసలు 29-6-1984 శుక్రవారం

సు గు డా
SUGUNA
మోటార్లు - పంపులు
మోనో బ్లాకులు
Phone: 5189 Res. 5153
M/s మూర్తి యింజనీరింగ్ కం.,
మజేరాపేంకోడ్డు, నెల్లూరు-1.

ప్రభాకర్

స్థాపకులు: నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 55 సంపాదకుడు నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 26

రాజేశ్వరి స్టీల్స్
హోల్‌సేల్ ఇనుపవ్యాపారము
డీలర్స్ : రాశి సిమెంటు
పాతబోస్టాపీవరోడ్ - టీచర్స్ ట్రైనింగ్
నెల్లూరు - 524 003
ఫోన్: Off. 3732-5787
మావద్ద కార్‌స్టీల్స్, ఆంగ్లేహుడు,
రౌండ్స్, ఏంగిల్స్ హోల్‌సేల్‌గా
పరవమైన ధరలకు లభించును.
వెంటనే సంప్రతించండి.

జిల్లా తెలుగు దేశంలోని ఇరువర్గాలను

విజయభాస్కర్‌రెడ్డి దగ్గరతీస్తున్నాడా?

తాజాని, లోపాయికారితనం, పెన్ను పోజు, వి ద్రో హం. అవకాశవాదం, ఇవన్నీ అధునాతనమైన రా జ కీ యు వ్యవహారాలైపోయాయి. దేశంలో మొట్టమొదటి పెద్ద పాతపార్టీ కాంగ్రెస్‌కాబట్టి ఇవన్నీ అందులో పెరిగి ఇప్పుడు ఈ జాడ్యాలు అన్నిపార్టీలకు వ్యాపించాయి. ఇప్పుడు

మా రాజకీయ పరిశీలకుడు

ఏపార్టీకూడా పీటికి అతీతంగాలేదు, మాకేళ్ళ వయసుగలిగిన కాంగ్రెస్‌లో ఇ దోబుడుక్కోవడం విచిత్రమేమీకాదు గాని, విన్నకొకమొన్న పుట్టిన తెలుగు దేశం ఈ విషయాలన్నిటిలో కాంగ్రెస్‌ను తలదన్నడం విశేషం. ఒకనాటికాంగ్రెస్ వాదులు, మరొకపార్టీవాదులంతో ఏర్పడిన పార్టీకాబట్టి తెలుగుదేశం పీటికి అతీతం కావడంకూడా ఆపార్యమనుకోండి.

ఎన్నెన్నో తెరవెనుక రాజకీయకరడు వినబడుతూంటాయి, వెలుగును చూస్తూం టాము. ఆందుకో ఇదొకటనుకోండి. మాటీ ముఖ్యమంత్రి, మరొకవిధంగా చెప్పాలంటే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంకాపాడి ఆధ్వర్యం వహించిన ముఖ్యమంత్రి శ్రీ కోట్ల విజయభాస్కర్‌రెడ్డి నెల్లూరుజిల్లా రాజకీయాలకు పాతకాపే. బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో ఆర్థిక మంత్రిగా విజయభాస్కర్‌రెడ్డిగారు రాపూరు విధాసకవర్గ అభ్యర్థిత్వ విరయంలో మధ్యవర్తిత్వం వహించిన నాటిమొదలు. మొన్నటి సాధారణ ఎన్నికల్లో జనార్దనరెడ్డి ఓటమికి యధాశక్తి సహాయ సహకారాలందించేవరకు రెడ్డిగారి సంబంధం వుండనేవుంటున్నది. అంతటితో తెగిరాలేదు. ఇప్పటికూడా కొనసాగుతున్న ట్లేవుంది. రా జ కీ య స్నేహసంబంధమేకాదు, ఆయన ఇప్పుడు నెల్లూరు వియ్యంకుడుకూడా. అటువంటి విజయభాస్కర్‌రెడ్డికి సంబంధించి ఏవో కబుర్లు కథలు వినబడడం అసహజమేమంది?

విజయభాస్కర్‌రెడ్డిగారికి సంబంధించిన కాకాకర ఏమిటంటే, అయన వ్రస్తుతం జిల్లాతెలుగుదేశంలోని ఇరువర్గాలను దగ్గరకు తీస్తున్నారనేది. దీన్నే ఇంకొవిధంగా కూడా అనుకోవచ్చు. తెలుగు దేశంలోని ఇరువురూ విజయ భాస్కర్‌రెడ్డి చెంతకు చేరుతున్నారనుకున్నా అనుకోవచ్చు. అయన కాంగ్రెస్ నాయకుడు వీళ్ళు తెలుగుదేశీయులు... అటువంటప్పుడు వీరిని అయనదగ్గరకు చేర్చడం కాని, వీరు అయనవెంతకు చేరడం కాపీ ఏమిటి? అది ఎంతవరకు సార్యం? అని అనుకోవచ్చు. రాజకీయాలంటే అదేగదా!

జిల్లా తెలుగుదేశంలోని ఉభయవర్గాలను ఒకరంటే ఒకరికి చుక్కెదురుగదా, ఇద్దరూ ఒకరివద్దకు పోవడమేమిటి అనేదినహజంగా వేస్తున్నమయేప్రశ్న. ఇంకొకటి—తెలుగు దేశీయులు కాంగ్రెస్ నాయకుడితో సంబంధం పెట్టుకోవడమేమిటి? ఇవి రెండు అవహజం. అసంభవంకావాలి; కాని రెండూ వస్తిశాంతి చెస్తున్నాయి. తెలుగుదేశంలోని రెండు వర్గాలకు ఆపార్థి అన్నా, ఆ నాయకుడన్నా మొహం మొత్తింది. మంచి అవ

—కొరవ 7 పేజీలో

S.S.C.లో 72% ఉత్తీర్ణత

S. S. C. తప్పిన విద్యార్థులకు

క్లాసులు 5-7-84 నుండి ప్రారంభం.

న్యూట్లో చదువు S.S.C. (T.M.)
విద్యార్థులకు క్లాసులు ప్రారంభమైనవి.

న్యూట్లోచదువు S.S.C.(E.M.) & 7th Class (T.M.) విద్యార్థులకు క్లాసులు 3-7-84 నుండి

Estd. : 1970. Phone: 4843

Raju Tutorials

Opp. Fish Market - Big Bazaar

NELLORE - 524 001

INTER 61% Pass

Sr. & Jr. MATHEMATICS, ENGLISH

C.E,C., H.E.C.

Group Classes for FAILED Candidates from 9-7-84

Admissions are going on for all Classes


M. S. RAJU M.A., (LITT)B. SC.. Correspondent,

K. P. RAJU Principal.

At last, you can ride the way the world does!

IND-SUZUKI

AX 100



- High performance engine with reed valve 100cc 8.25 h.p
- Maximum speed 90 km/hr.
- Separate lubrication system
- Good fuel efficiency -65 km/litre
- Electronic ignition
- 4-speed gears
- Superb styling, with specially designed suspension and durable frame



IND-SUZUKI Watch it take over the Indian roads.

M. G. BROTHERS

DARGAMITTA — NELLORE-524 003

Phones : 4976 - 3306.

"విజయోస్తు"

కాంగ్రెస్ భవన నిర్మాణా..కి బెజవాడ గోపాలరెడ్డిగారి ఆశీర్వాదం

నెల్లూరులో కాంగ్రెస్ భవననిర్మాణానికి తాము రూ 1116 లు విరాళంయిస్తూ డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారు "విజయోస్తు" అని ఆశీర్వదించారు. శ్రీయుతులు నేదురుమల్లి జనార్ధనరెడ్డి, గునపాటి రామచంద్రారెడ్డి, మన్నెం వెంకటరత్నంనాయుడు, వేమారెడ్డి రామచంద్రారెడ్డి ప్రభృతులు 25 తేది గోపాలరెడ్డిగారిని నెల్లూరులో కలుసుకోగా, కాంగ్రెస్ భవననిర్మాణకృషి శరవేగంతో కొనసాగుతున్నందుకు తమ సంతోషం వ్యక్తంచేశారు.

భవనశంకుస్థాపన, నిర్మాణ పర్యం పరిశీలన శ్రీ జనార్ధనరెడ్డి తివారంలో వెంకటాచలం నెల్లూరు వచ్చారు, 22 తేది అనుచరులతో, అంజనీరతో సర్వే అతిపాటు, భవననిర్మాణం విషయంలో ప్రసిద్ధ ఆర్కిటెక్ట్ శ్రీ గోవిందరావు వంతో తీసుకొంటున్నారు కాంపౌండు గోడ నిర్మాణం ప్రారంభమైంది. స్థలానికి నంబ వించి వృత్తరువుకివ్వ తంలో కలెక్టరు కుమారి వనజారావుగారు ఎంతో సహకరించారు. జనార్ధనరెడ్డి గారు 25 తేది తిరుగా నెల్లూరు వచ్చారు, జిల్లాలోని అన్నిప్రాంతం నుంచి వచ్చిన ముఖ్యులతో ఇతరులతో విరివిగా చర్చించారు. భవన నిర్మాణం విషయంలో కాంగ్రెస్‌వాదులలో ద్యోతకమవుతున్న ఉత్సాహం, పట్టుదల అపూర్వమనే చెప్పాలి. ఇది వరకెన్నడూ ఇటువంటి పూనిక ప్రోత్సాహం ఎరుగము.

కాంగ్రెస్ అభిమానులేకాదు, ఇతర పార్టీలవారుకూడా సంతోషంగా విరాళమివ్వడం విశేషం, అంతకంటే విశేషం, స్వచ్ఛందంగా సంతోషంగా ఇవ్వడం. మొన్న కె. వి. సుబ్బారెడ్డి, వెంకటరత్నంనాయుడు, వి. వి. శేషారెడ్డి గారలు టవున్‌లో విరాళాలకోసం తిరుగుతూ, రూ 1116 లు ఇచ్చిన ఒకదాత ఇంటికివంది వస్తుంటే, శ్రీ శేగూరు పెంచలయ్య అనేవ్యక్తి వారిని వెంబడించి తనకుతానుగా యాభైరూపాయలు ఇచ్చాడట. పెంచలయ్య విరాళం విలువ యాభైరూపాయలు కాదు. యాభై వేలు. జిల్లాలోని ఇతరప్రాంతాల్లోకూడా మధ్యతరగతివారి విరాళాలే ఎక్కువగా వున్నట్లున్నాయి. భవననిర్మాణ పంపువారు ఆశించినట్లు ఈకృషి ధనికులకు పరిమితం కావడంలేదు; జనబాహుళ్యం ఇందులో భాగస్వామి అవుతున్నది. వసూలైన విరాళాలు ఏరోజుకారోజు సిండికేట్ బ్యాంకిలో కట్టబడుతున్నాయి, గునపాటి, వెంకటరత్నంనాయుడు ఇద్దరూ చెక్కులో సంతకం పెడితేతప్ప బ్యాంకి నుండి డబ్బు విత్‌డ్రా చేయడానికి వీలులేదు, నిధుల నిర్వహణ అత్యంత పకడ్బందీగావుంది.

విరాళాలు

ఇప్పటివరకు విరాళాలిచ్చిన దాతల పేర్లు దిగువ ఇస్తున్నాము. ఈ విధంగానే ప్రతివారం ఇవ్వగలము.

మాగుంట సోదరులు	రూ	20,000
గుండ్రా జనార్ధనరెడ్డి	,,	7,500
పులగం మస్తానారెడ్డి	,,	5,000
వంగల్లు రంగారెడ్డి	,,	5,000
ఇండి వెంకటరమణారెడ్డి	,,	5,116
పార్థసారథి ముత్యాలుశెట్టి	,,	2,500
ఇండి కొండారెడ్డి	,	2,500
ఇండి రామస్వామిరెడ్డి	,,	2,500

రూ 1116 లిచ్చిన దాతలు

ఈ క్రింది దాతలు రూ. 1116లు చొప్పున ఇచ్చారు—

బెజవాడ గోపాలరెడ్డి, చదలవాడ సూర్యప్రకాశరావు, మురారిశెట్టి వెంకట సుబ్బయ్యశెట్టి, చీదెళ్ళ సుబ్రరామయ్యశెట్టి, రాజా వెంకటశేషయ్యశెట్టి, కామిశెట్టి ఆదిశేషయ్యశెట్టి, మంచు వెంకటేశ్వర్లు, మెంటా నరసింహస్వామి, పై. రామచంద్రనాయుడు, కమ్మ కోటిరెడ్డి, యడ్లపల్లి వెంకటేశ్వర్లు, కొప్పరపు వెంకటే

—తరువాయి 10వ పేజీలో

కావలి సబ్‌జడ్జివారి కోర్టులో

E. P 47/82 O. S 67/81

ఆంధ్రా బ్యాంకు, కావలి —D. H. R.

1) వల్లాపు అంకమ్మ వగైరా —J. D. R.

వేలం ప్రకటన

నెల్లూరు జిల్లా తాలూకా కావలి సబ్‌రిజిస్ట్రారుతో చేరిన ప్రస్తుతం వింజమూరు సబ్‌రిజిస్ట్రారులో చేరిన వింజమూరు తాలూకా పెదకొండూరు మజరా పిరారెడ్డిపాలెం గ్రామంలోని 1 వ ప్రతివాదికి హక్కు అవిభక్తంగల భూమిని 10-7-84 తేది పగలు 10 గంటలకు పై కోర్టులో వేలం వేయబడును. కావలసిన వారలు పాటకు రావచ్చును.

1) పట్టా నెం. 201, సర్వే నెం. 175/3, య 1.67 ట్లు, లేక 0,676 హె. భూమికి హద్దులు. (తూ) ఎ. వెంకటస్వామి భూమి (ద) ఎ. రామయ్య భూమి (ప) యస్. పెదటలుడురెడ్డి భూమి. (ఉ) యస్. అంకిరెడ్డి భూమి. వాటి విలువ. రూ 4500.00 లు. అమీనా విలువ. రూ 2800.00 లు అప్‌సెట్ ప్రైస్. రు. 1500.00 లు.

2) పట్టా నెం. రు 628 సర్వే నెం. 420/1 య 0-50 ట్లు లేక 0.202 హె. భూమికి హద్దులు. (తూ) అక్కయ్య భూమి. (ద) ఆర్. కొండయ్య భూమి (ప) డి. వెంగిరెడ్డిభూమి. (ఉ) పి. కొండయ్య భూమి వాటి విలువ. రు 1600.00 లు అమీనా విలువ 1600.00 లు అప్‌సెట్ ప్రైస్. రు 1600.00 లు

3) పట్టా నెం. 628 సర్వే 582 య 0.38 ట్లు లేక 0.156 హె. భూమికి హద్దులు [తూ] అక్కయ్య భూమి [ద] ఆర్. కొండయ్య భూమి [ప] డి. వెంగిరెడ్డి భూమి [ఉ] పి. కొండయ్య భూమి. వాటి విలువ రూ. 1200 లు. అమీనా విలువ రూ. 2600 లు, అప్‌సెట్ ప్రైస్ రూ 1200 లు,

4) పట్టా నెం. 628 సర్వే నెం. 585/7 య 0-08 ట్లు లేక 0.036 హె. భూమికి హద్దులు [తూ] యస్, పెద్దన్నభూమి [ద] యస్. అంకిరెడ్డిభూమి [ప] పోరంబోకు [ఉ] బి. ఓబులరెడ్డిభూమి వాటివిలువ రూ. 270 అమీనావిలువ రూ 460 అప్‌సెట్ ప్రైస్ రూ. 270 లు.

5) పట్టానెం 867, సర్వేనెం 678/2 య 0-20 ట్లు లేక 0,080 హెక్టార్లు భూమికి హద్దులు. (తూ) ఎస్. పెద్దన్నభూమి (ద) ఎస్. అంకిరెడ్డి భూమి. (ప) పోరంబోకు, (ఉ) బి. ఓబులరెడ్డి భూమి. వాటి విలువ. రు 800.00 లు. అమీనా విలువ. రు 850.00 లు, అప్‌సెట్ ప్రైస్. రు 800.00 లు.

6) పట్టానెం 510, సర్వేనెం 528/8, య 0-18 ట్లు లేక 0,852 హెక్టార్లు భూమికి హద్దులు. (తూ) ఎస్. మాలకొండయ్య భూమి, (ద) బి. ఓబులరెడ్డి భూమి, (ప) పోరంబోకు. (ఉ) బి. జాలిరెడ్డి భూమి. వాటి విలువ. రు 400.00 లు అమీనావిలువ రు. 650.00 లు, అప్‌సెట్ ప్రైస్. రు 400.00 లు.

7) పట్టా నెం 882, సర్వే నెం 686/11, య 0-18 సెంట్లు లేక 0,078 హె. భూమికి హద్దులు. (తూ) ఎస్. మాలకొండయ్య భూమి. (ద) బి. ఓబులరెడ్డి భూమి, (ప) పోరంబోకు, (ఉ) బి. జాలిరెడ్డి భూమి, వాటివిలువ. రు 500.00 లు, అమీనావిలువ రు. 1000.00 లు, అప్‌సెట్ ప్రైస్. రు 800.00 లు.

8) పట్టానెం 13, సర్వే నెం 687/2, య 1.30 ట్లు లేక 0.526 హెక్టార్లు భూమికి హద్దులు. (తూ) పి. కొండయ్యభూమి, (ద) డి. కొండయ్య భూమి, (ప) పెదవోబయ్య భూమి, (ఉ) డి. వెంకయ్య భూమి, వాటి విలువ. రు 4000.00 లు, అమీనా విలువ. రు 6500.00 లు, అప్‌సెట్ ప్రైస్. రు 4000.00 లు వేలం తేది : 10-7-84.

యస్. వి. సుబ్బారెడ్డి
డిక్రీహోల్డరు తరఫు వకీలు - కావలి.

పినాకినీ తీరం

జైలుకుపోయిన మొదటివ్యక్తి ఎవరు?

స్వాతంత్ర్యోద్యమంలో నెల్లూరు జిల్లాలో మొత్తం ఎంతమంది జైలుకు పోయారు? జైలుకుపోయిన మొట్టమొదటి వ్యక్తి ఎవరు? ఆయన ఎప్పుడు ఏ ఉద్యమంలో జైలుకుపోయారు? ఈ వివరాలు తెలుసుకోవాలని ఉత్సాహంగా వుంది. చారిత్రక పరిశోధకు లెవరైనా తెలియజేస్తే ధన్యవాదములు చెప్పుకుంటాము.

జిల్లాలో 1921 లో సహాయ నిరాకరణోద్యమంలో జైలుకు పోయిన మొదటివారు తిక్కవరపు రామరెడ్డి, ఓరుగంటి వెంకటసుబ్బయ్య, వేమూరు లక్ష్మయ్య, ముత్తరాజు గోపాలరావుగారలు; వీరునలుగురూ ఒకేసారి జైలుకు పోయారు. మొదటివారు వీరేనా, అంతకు ముందుకూడా ఎవరైనా పోయివున్నారా?

వెన్నెలకంటి రాఘవయ్యగారు అంతకు ముందునుండి రాజకీయంలో వుండినారు; తిలక్‌తో సంబంధాలు కలిగివుండేవారినని, పిస్తోళ్ళుకూడా వుండేవని రాఘవయ్యగారు చెప్తుండేవారు అంటే గాంధీజీ నాయకత్వానికిముందు సంగతన్న మాట, అప్పుడు జైలుకు పోయినట్లు రాఘవయ్యగారు ఎప్పుడూ చెప్పలేదు. అందువల్ల ఆయన జైలుకుపోయిన మొదటివారు కావడానికి వీలులేదు.

స్త్రీలలో పొణకా కనకమ్మగారు 1930 లో జైలుకు పోయారు. ఆమె స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని జైలుకు పోయిన స్త్రీల జాబితాకు్కన కనకమ్మగారికంటే ముందు జైలుకు పోయిన మహిళ ఎవరైనా వున్నారా?

ఈ సమాచారం చరిత్రపుటల్లో వుండవలసిందేకన్న, జీవించివున్న పెద్దలలో తెలిసినవారు, జ్ఞాపకం వున్నవారు ఎవరూలేరు.

—కొరవ ప్రవసేతి

గత ఐదేళ్ళుగా అద్భుతమైన ఫలితములను సాధిస్తూ క్రమశిక్షణతోగూడిన ఉన్నత విద్యాశిక్షణకు పేరుగాంచిన ఏకైక ఆదర్శ విద్యాసంస్థ


ఆర్యన్ ట్యుటోరియల్స్ స్థాపితం : 1980

(మునుమూడి బస్టాండువద్ద) 12/918 సంతపేట-నెల్లూరు

VI నుండి Inter వరకు శిక్షణ యివ్వబడును 15-6-84 నుండి తరగతులు ప్రారంభమైనవి. స్కూలుకు పోవు విద్యార్థులకు అనుకూలమైన వేళల్లో తరగతులు నిర్వహింపబడును. Results వచ్చిన వెంటనే S S C. Inter తప్పిన విద్యార్థులకు తరగతులు ప్రారంభించబడును.

గమనిక : గణితశాస్త్రము, సాంఘిక శాస్త్రములను బోధించుటకు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు కావలెను. మంచి వేతనము యివ్వబడును.

వివరములకు :
Y. E. S. REDDY. M.Sc.
CORRESPONDENT




REDDY & REDDY
TRUNK ROAD
NELLORE
PHONES :
off: 3666-resi : 3001

తిరిగి వచ్చారు

ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామా రావు వైద్య పరీక్షలకోసం అమెరికా వెళ్ళిన ముగించుకొని స్వస్థానానికి తిరిగి వచ్చారు. తనవెంట ఏమి తెచ్చారు అని అయనే చెప్పుకు న్నారు. అమెరికాలోవున్న 170 మంది అంధ్రులు రాష్ట్రంలో ఎంత్రా చిన్న పరిశ్రమలకోసం 159 కోట్ల పెట్టుబడి పెట్టడానికి నమ్మకం దాని అయన చెప్పడించారు. అందు వల్లనే తన పర్యటన ఆశించిన ఫలి తాలను చేకూర్చినట్లు అయన భావిస్తు న్నట్లుంది.

అయన అమెరికాలో పరి శ్రమల పెట్టుబడికోసం అంధ్రులను వ్యక్తిగతంగానూ, సామూహికంగానూ కలుసుకున్నట్లు రాష్ట్రపారిశ్రామిక కరణకు వారినహాయం విహారానికను ఆహ్వానించినట్లు, అయన పర్యటన పత్రికలల్లో వచ్చినట్లుగా ముందే వార్తలు వచ్చాయి. అందువల్ల 159 కోట్ల పెట్టుబడి సంపాదించుకొచ్చానని అయనచేసిన ప్రకటనను నమ్మకుండా పలికిన అవసరంలేదు. కాని అంత పెట్టుబడి విదేశాలనుంచి తెచ్చుకునే అవకాశముంటుందా, ఆ పెట్టుబడి ఏరూపంలో వుంటుంది అనే సందేహం వెలిబుచ్చుతున్నాయి. ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ రాజశేఖరరెడ్డిచేసిన ప్రకటన ప్రకారం, మొత్తం పెట్టుబడిలో ఐదుశాతానికి మించి విదేశాలలోవున్న స్వదేశీయులు పెట్టుబడిపెట్టడానికివీలులేదు. అప్పుడు ముఖ్యమంత్రి సంపాదించు కొని వచ్చిన ఆ 159 కోట్లు ఐదు శాతం రూపాయలమొత్తమా, లేక అంత ఆ మొత్తమేనా? అలా ఆ మొత్తమైతే, ఎక్కువశాతం మనకు లభించబోయేది ఎనిమిదిగోట్లే పరకోవాలి. అల్లా కాకుండా ఆ మొత్తం అంతా రూపాయిల్లో ఉంటే ఆ రాష్ట్రానికి ప్రవ హించబోయే పెట్టుబడి 3180 కోట్లు కావాలి. ఇందులో ఏదని చెప్పదలచు కున్నా ఏ మొత్తమైనా ముఖ్యమంత్రి శాసనసభలో చేసిన ప్రకటనకూడా స్పష్టం చేయడంలేదు.

మొత్తం ఎంతైతేనేమి, పర్యటన



మంచిది కాబట్టే ముఖ్యమంత్రి గ్రహిం చవలసి ఉంటుంది. ఆయన కృషి, ప్రయత్నం క్రియారూపం ధరించి నప్పుడు ఆయన మరింత ప్రశంసలకు పాత్రులవుతారు. మొత్తంమీద మన వారి చొరవ, మేధస్సు, ప్రావీ ణ్యం, మనకు ఉపయోగపడతాయా లేదు. పెట్టుబడుల విషయం ఎట్లున్నా, మన వారి సాంకేతిక పరిజ్ఞానం మన పారి శ్రామికాభివృద్ధికి వినియోగపడ గలి గితే అంతకంటే కావలసినది లేదు. ఆ విషయం వొడవు. అ విషయంలో కూడా ముఖ్యమంత్రి కృషిచేసినట్లుగా లన అమెరికావున్నారు.


పరిశ్రమలకు పెట్టుబడి సాంకేతిక పరిజ్ఞానం అవసరమే. కాని అవి ప్రధానంగా ఉపయోగపడడానికి తగిన వాతావరణం. పరిస్థితులు, ప్రోత్సాహకాలు కల్పించడం అంతకంటే ముఖ్యం. అమెరికా ఆంధ్రులు పెట్టుబడి పెట్ట డానికి అంతగా సుముఖం చూపిన ముఖ్య మంత్రి రామారావుగారి ప్రభుత్వం రాష్ట్రంలోవున్న అవకాశాలను ఎంత వరకు వినియోగించుకోగలిగింది అని ప్రశ్నించుకున్నప్పుడు అంత పూర్వాహ్ణముగానే నమ్మకం ఏర్పడ దాదు. కొద్ది కాలంలో ఎన్నో పనులు చేసినట్లు, రాష్ట్రాన్ని రూపురేఖలే మార్చివేసినట్లు గొప్పలు చెప్పుకునే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఒకపెద్ద పరి శ్రమైనా పునాదులు వడ్డాయా? కొత్త వాటి విషయం పోనివ్వండి; ఎంతోకాలంగా ప్రస్తావనలో వున్న కాకినాడ ఎరువుల కర్మాగారం, సంగారెడ్డి పైప్లైన్ వంటి తదితర పరిశ్రమలకు తెలుగుదేశం ప్రభుత్వం ఆచరణ పూర్వక మైన ముందడుగేయలేకపోయింది. అవకాశాలను ఉపయోగించుకోలేకపోయింది. ఆ పైన కేంద్రం నుంచి పరిశ్రమల స్థాపనలో సహకారం లభించటంలేదని, అంతకన్నా నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రచారం చేసుకోవడానికి, కేంద్రం వివక్షచూపుతోందని ముఖ్యమంత్రి అమెరికా ఆంధ్రుల పెట్టుబడి మీద ఆశపెట్టుకున్నారని పొరపాటు పడిపోవడం?

పారిశ్రామికాభివృద్ధికి కావలసింది ప్రచారంకాదు; రాజకీయాలకు అతీత మైన నిర్మాణాత్మకకృషి. తెలుగు దేశం ప్రభుత్వం అదిశగా కృషిచేయ గలిగితే, స్వదేశంలోవుండే వక్షరి దాదు సాధించవచ్చు.

పదవ తరగతి పరీక్షల్లో ఫెయిలైంది విద్యార్థులుకాదు-ప్రభుత్వం!

పదవతరగతి పరీక్షా ఫలితాలు ప్రక టించడంలో ప్రభుత్వం హీనంగా విఫల మైంది. గతసంవత్సరం లాగా మొదటి వారంలో ఫలితాలు ప్రకటించబడ్డాయి; అప్పటి లాగా ఇబ్బంది వారికిగానీ ప్రక టించలేకపోయారు.

అరొక్కటేకాదు అంత్యంగా ప్రక టించబడినా, ఈ ఫలితాలమీద ఎవరికీ నమ్మకం కలగడంలేదు. ఫస్ట్క్లాస్లో పాసైనవారికి నమ్మకంలేదు, పరీక్షతప్పిన వారికీ నమ్మకంలేదు. కంప్యూటర్ లోపంవల్ల ఫలితాలు అంన్యమయ్యాయని ప్రభుత్వమే అంగీకరించింది. అంత లోపభూయిష్టంగావున్న కంప్యూటర్లో పరీక్షాఫలితాలుమాత్రం నిర్దుష్టంగా వస్తా యనే నమ్మకం ఏముంది? అందువల్ల పరీక్ష తప్పినవారంతా కంప్యూటర్ దే లోపంవలని భావించడంలో తప్పేముంది?



ప్రభుత్వం ప్రజల్లో విశ్వాసం కలి గించాలి. నాలుగులక్షలమంది పిల్లలా యం పరీక్షాఫలితాలను నిర్దుష్టంగా ప్రక టించలేని ప్రభుత్వమూ ఒక ప్రభుత్వ మేనా అనిపించుకుంటే, ఇక విశ్వాసం ఎట్లాకలుగుతుంది? అసలు కంప్యూటర్కు యిచ్చేముందు, అది సక్రమమైందేనా, సకాలంలో సక్రమంగా ఫలితాలనందివ్వ గలదా అనే పరిశీలనచేయకుండా ఇచ్చిన ట్లుంది. లక్షలాదివిద్యార్థుల భవిష్యత్తో చెలగాటమాడారు. ఈ పదవ తరగతి పరీక్షల్లో ఫెయిలయింది విద్యార్థులుకాదు; ప్రభుత్వమే!

కంప్యూటర్ లోపంవల్ల జరిగిన తప్పుల్ని సవరించడంలో అలన్యం లేకుండా చూడడంతోపాటు, ఇకమీద నైనా అటువంటి అవకతవకలు జరగ కుండా చూడడం ప్రభుత్వ విధి

నెల్లూరు —వి. కృష్ణమూర్తి

ఇదేనా ఆత్మగౌరవం?

అన్నగారి అహంభావానికి, దుందు డుకుచర్యలకు వ్యతిరేకంగా శాసన సభ్యుడు శేశవరెడ్డి పార్టీసభ్యత్వానికి రాజీనామాచేశాడు; మరొక శాసనసభ్యుడు భీమ్రెడ్డికూడా ఇస్తానన్నాడు. వీరే కాదు చాలామంది శాసనసభ్యుల్లో అసం తృప్తి గూడుకట్టుకొనివున్నట్లు పత్రికల్లో చదువుతున్నాం. ముఖ్యంగా 'మహా నాడు'లో అన్నగారు 'మంత్రులు గడ్డి తింటున్నారం'టూ నోటికొచ్చినట్లంతా మాట్లాడేసరికి చాలామంది శాసనసభ్యులు తమనుతాము పరిశీలించుకోవడం మొదలు పెట్టినట్లున్నారు.

అంతర్గతం ఆత్మగౌరవాన్ని కాపాడ బానికే అవతరించానని ఆర్భాటంగా చెప్పిన అన్నగారు శాసనసభ్యులు మంత్రులనే అంత హీనంగా మాట్లాడు తున్నారంటే, అయనకు 'ఆత్మగౌరవం' మీద ఏమాత్రం గౌరవముందీ అర్థమవు తున్నది. మంత్రులు గడ్డి తింటున్నారట. ఎక్కడి భాష ఇది! ఒక ముఖ్యమంత్రి ఒకపార్టీ నాయకుడు ఆరుకోట్ల అంధ్రుల అధినాయకుని పాత్రమైన 'మహా నాయ కుడు' మాట్లాడాల్సిన భాషేనా ఇది? అంతమాట అనిపించుకున్న తర్వాత కూడా మంత్రులెవరూ మూకుమ్మడిగా రాజీనామా చేయకుండా వున్నారంటే వారి 'ఆత్మగౌరవం' ఏపాటిదో అర్థంచేసుకోవచ్చు.

నెల్లూరు —బి.వి. రఘురామమూర్తి

Sri Sarvodaya (Arts & Science)
College - Nellore.

REOPENING DATE 25-6-1984.

COURSES OFFERED:

B.A. : H.E.P., A.E.S., M.E.S. (Telugu Medium)
B.Sc. : B.Z.C., Z.P.C., M.P.C. (Telugu Medium)
B.Com. : Telugu & English Medium.

RESTRUCTURED COURSES

B.Sc. : Electronics, Mathematics and Physics
B.A. : Rural Banking, Economics and Political Science commerce.

INTERMEDIATE

B.P., M.P., C.E.C., English & Telugu Media.
H.E.C., Telugu Medium.

VOCATIONAL COURSES (subject to the approval of the competent Authorities)

1) Radio & Television. 2) Pharmacy.

Separate application for each different course/group should be submitted. Application forms and prospectus will be sold from the date of publication of qualifying examination results, for Rs 6/-in person or Rs 7/-by crossed postal order favouring the Principal. Duly filled in applications should reach the Principal within 20 days after the publication of qualifying examination results.

C. C. S. BHARAYULU SETTY,
SECRETARY AND CORRESPONDENT

V. MADHAVA RAO, M.A., LL.B., PRINCIPAL.

శ్రీశ్రీని నిషేధించలేదు- పొరబాటు జరిగింది!

ఆంధ్ర ప్రజానాట్యమండలి రాష్ట్ర మహాసభల సందర్భంగా ఏర్పాటైన ఎగ్జి బిషన్లో శ్రీశ్రీ బొమ్మ లేకపోవడాన్ని 'నేనే' (16 తేది 'జనవాణి' శీర్షిక) విమ ర్శించారు. శ్రీశ్రీని నిషేధించడం ఆంధ్ర ప్రజానాట్యమండలికిగాని, మార్క్సిస్టు

—కొరవ 10 పేజీలో

నేను-మీరు

9672 వరి విత్తనం

స్వచ్ఛమైన, క్రొత్తని 9672 వరి విత్తనం మా వద్ద ఉన్నవి.
కావలసినవారు సంప్రదించండి.

కలికి బాలకృష్ణారెడ్డి
ఈదుబాదివాళెం బ్రహ్మదేవం S.O.
నెల్లూరు జిల్లా పోస్టు వల్లూరు : 45

శ్రద్ధాంజలి



జననం: 18-8-1891. — మరణం: 10-6-1984.

శ్రీ వేలూరు సంజీవప్పనాయుడు

(మైకామైన్ ఓనర్ - తుమ్మలతలుపూరు)

10 6-84 తేది ఆదివారం స్వర్గస్థులైనారు

ఆయన ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థిస్తున్నాము.

ఉత్తరక్రియలు

5-7-1984 తేది గురువారం

రాపూరు తాలూకా తుమ్మలతలుపూరు గ్రామములో వారి స్వగృహమున జరుగును. తన తెలియజేయడమైనది

వేలూరు వెంకటసుబ్బమ్మ - భార్య
శ్రీ. వెంకమ్మ - వేలూరు సంధ్యావతి (మనవరాలు)
వి. వి. హరినాథ్ (బావమరిది)

మాటకచేరి

'జ్ఞానోదయము' అనే పత్రికాశతి 1833 లో కాదు. అంతకుముందే వెలువడిందా? వెలువడితే, అది వారపత్రికా, పక్షపత్రికా, లేక మాసపత్రికా? ఏ పైజులో వెలువడేది? ఏయే విషయాలు కలిగివుండేవి? ఎక్కడ అచ్చయ్యేది? ఎక్కడినుండి వెలువడేది? ఎవరి సంపాదకత్వంలో వెలువడేది? ఎన్నాళ్ళు వెలువడింది? ఎప్పుడు ఆగిపోయింది?

చరిత్రకెక్కని నూరేళ్లనాటి తెలుగుపత్రిక

—ఆచంద్రగారో, ఏగవర్ల వెంకటశివరావుగారో సమాధానివ్వాలి ఈ ప్రశ్నలకు. ఎందుకంటే, వర్ల వెంకటేశ్వరరావుగారి షష్ట్యబ్ది పూర్తి సందర్భంగా వెలువరించిన "Studies in the History of Telugu Journalism" లో ఆచంద్ర రాసిన "Beginnings of Telugu Journalism" లో కానీ, ఏగవర్ల శివరావుగారి 'Telugu Journalism: Past and Present' లో కానీ 'జ్ఞానోదయము' ప్రస్తావనకు రానేలేదు. అయితే అసలింత దాకా తెలుగు వార్తాపత్రికల చరిత్రను గూర్చి రాసిన ఏ వ్యాసంలోనూ 'జ్ఞానోదయ' మనే పత్రికాశతి ప్రస్తావనకు రాలేదు. మరెక్కడినుంచైనాకానీ, 1833 ప్రాంతంలో వెలువడుతూవుండిన ప్రస్తావన కనబడలేదు.

ఐతే మరెక్కడినయ్యా, ఎవరికంటా పడని, ఏ పరిశోధకులా అందని ఈ 'జ్ఞానోదయం' అంటే, బ్రౌన్ ఇంగ్లీషు-తెలుగు నిఘంటువులో దీని ప్రస్తావన కనబడుతోంది. ఆ నిఘంటువులో "ఎడిటర్" (Editor) అనే మాటకు అర్థం చెప్తూ ఇట్లా అంటారు బ్రౌన్-

"The Editor of Jnanodayam జ్ఞానోదయమనే సమాచార పత్రికను నడరించి వరిచ్చి అచ్చువేసేవాడు" (పేజి 360).

బ్రౌన్ నిఘంటువులో వికటయార్థప్రస్తావనకన్న, మరెక్కడా 'జ్ఞానోదయం' గూర్చి ఒక్కమారైనా లేకపోవడానికి కారణమేమైనా వుందా? అచ్చద తెలుగు జర్నలిజంపై రాసిన వ్యాసంలో 1833 నాటి 'వృత్తాంతిని'ని తొలి తెలుగు పత్రికగా పేర్కొంటూ, అది 1841 ఫిబ్రవరి 15 తేదీన ఆగిపోయిందని; తర్వాత బహుశా 1842 జూలై 8 తేదీన 'వర్తమాన తరంగిణి' ని సయ్యద్ రహంతుల్లా ప్రారంభించారని; అది దాదాపు ఒక దశాబ్దం దాకా వెలువడిందని అంటారు. వర్తమాన తరంగిణి మద్రాసునుంచి వెలువడుతుంటే, 1848లో బళ్ళారినుంచి 'హితవాది' అనే మాసపత్రికను ఏర్పాటుచేశారు. ప్రారంభించారని; తర్వాత 1859 ప్రాంతాలలో, 1860 ఆరం...

—కొరవ 11వ పేజీలో

7575 వరిరకం సాగుచేసి రైతులు మునిగిపోయారు!

బుచ్చిరెడ్డిపాళెం గ్రామం ఇస్కపాళెంకు చెందిన అభ్యుదయరైతు శ్రీ దేశిరాజు రాధాకృష్ణారెడ్డి వ్యవసాయశాఖవారిచ్చిన ఒక కొత్త వరిరకాన్ని గూర్చి యిట్లా వ్రాస్తున్నారు—

"బుచ్చిరెడ్డిపాళెం అగ్రికల్చర్ డిపో-అగ్రికల్చర్ ఆఫీసరు వారు తెంతవరకూ వరివంట సాగుబడి చేసేందుకు (ఫిబ్రవరి మాసంలో) అధిక దిగుబడినిచ్చే వరి వంగడం అని చెప్తూ 7075 అనే నెంబరు విత్తనం అనుకపాళెం సరఫరాచేసినారు. మా గ్రామంలో నేను 3 ఎకరాలకు కోటూరు మధుసూదనరెడ్డి 4 ఎకరాలకు నాట్లువేసినాము. మేము ఫిబ్రవరి 7 తేదీ నాటుకొని మార్చి 1, 2 తేదీలలో నాట్లువేసినాము. దానికి చేయవలసిన సత్తువలు, పురుగు మందులు అన్నీ క్రమంగా వేసినాము. సుమారు ఎకరం 1కి రూ 1200 లు ఖర్చుచేసినాము. పైరు బాగానే ఏపుగా వచ్చి సెంటోజాలక్రితం వెన్నుకూడా బాగా తీసింది, కాని యింతవరకు ఒక్క గింజకూడా పాలుపోసుకొనలేదు. ఇట్టి పంట 135-140 రోజులలో కోతకు వస్తుందని తత్సంబంధిత అధికారులు తెలియజేశారు. మేముసాగుచేసి యిప్పటికి 140 రోజులయినా గింజ పాలు పోసుకొనక ఎదురుచూచి బెంగటోసుకొన లేకున్నాము. బుచ్చిరెడ్డిపాళెం వ్యవసాయాభివృద్ధి అధికారులకు పైరును చూపించి ఏమిటిపోయినని అడుగగా సరియైనకారణం అడిగితే చెప్పలేకపోతున్నారు. దీనినిబట్టి ఈ పైరుకు ఇది సీజను



కాదేమో అని తావిస్తున్నాము అధికారులు ఏవిధమైన రిపెర్చిచేసి ఈ అదునుకు వరి పోతుందని ఈరకం విత్తనాలు యిచ్చినారో అర్థంకావడంలేదు. మా గ్రామంలో ఈ రకం పైరువేసిన రైతులకిపుడం సుమారు 20 వేల రూపాయలు వరకు నష్టపడినాము. మావరినక గ్రామాలలో రైతులకూడా కొంతమంది ఈ రకంపైరువేసి నష్టపోయినట్లు తెలుస్తున్నది.

ఏమీ తెలుసుకోకుండా ఇటువంటి విత్తనాలు రైతులకు యిస్తుంటే ఈ నష్టానికి బాధ్యులెవరు? ఆ అధికారులు అవకతవకలతో బలిగే ఈ నష్టానికి రైతులు గురికావలసిందేనా?

కనుక యిప్పటికైనా అధికారులు మా పైరులను పరీక్షించి మా నష్టాన్ని పూరించవలసిందిగా కోరుతున్నాము"

ఇదీ రాధాకృష్ణారెడ్డిగారు ఆవేదనతో వ్రాసినలేఖ. దీన్నిగూర్చి నెల్లూరులో వ్యవసాయ కార్యాలయంలో విచారించాము. విశ్వనాథమూర్తిగారు బదిలీ అయిపోయిన తర్వాత డిప్యూటీ డైరెక్టరుగా ఎవ్వరూ వేయబడలేదు; ఇన్ని మాసాలు గడచినా ఆ పోస్టును ఆక్కడ భర్తీ చేయలేదు కాబోలు. డి. డి. ఎ. ఆఫీసులో ఇతర అధికారులను అడిగాము. వాళ్ళెవ్వరికీ దీని విషయమే తెలియదు. ఒకరు మాత్రం ఐ. ఇ. టి. 7075 అనే రకమే లేదా, అది 7575గా వుండాలని చెప్పారు; 140 రోజులైనా వెన్ను తీయకపోవడానికి కారణం ప్రతికూలమైన వాతావరణ పరిస్థితులుండవచ్చునన్నారు. అంతే ఆయన అభిప్రాయం వెన్నుతీసే సమయానికి మండుతెండ లుండడం పాలుపోయక పోవటానికి కారణం కావచ్చునంటారు. మనకు అధికదిగుబడినిచ్చే ఎదగారు వండేది మండు వేసవిలోనే. అటువంటప్పుడు ఈ 7075 కాని 7575 కాని పాలు పోయకుండవలసిన కారణం ఏమిటి? సరుకుటాలి వల్ల అనుకోదానికి, రాధాకృష్ణారెడ్డి పైరు వెన్నుతీసే సమయానికి పరమటిగాలి అంతగా లేదు. ఒకవేళ వున్నా కొంత

—కొరవ 11వ పేజీలో



మహికో విత్తనాల విశిష్టతలు :
• వంశ శుద్ధత-అత్యంత నాణ్యమైన మూల విత్తనాల నుండి ఉత్పత్తి చేయబడినవి. • భౌతిక శుద్ధత. • మొలకల శక్తి. • శక్తివంతమైన పెరుగుదల. • శిలీంధ్రనాశినులు మరియు క్రిమి కీటకనాశినులతో శుద్ధి చేయబడినవి. • నిపుణుల పర్యవేక్షణ క్రింద ఉత్పత్తి చేయబడి నిరంతర మరియు పరిశీలన తర్వాత మంజూరు చేయబడినవి.

Quality Seed
mahyco® Seed


మహారాష్ట్ర హైబ్రిడ్ సీడ్స్ కంపెనీ లిమిటెడ్

అమ్మబడును

ఉదయగిరి తాలూకా, వెంకటంపేట గ్రామం ఆనుకొనివుండు పావంపల్లె గ్రామములో వున్నటువంటి 14 ఎకరాల తోట పొలము పెద్దకాలి.

సంప్రదించండి
ఆర్ వెంకటస్వామి
C/o గిరి ఇంజనీరింగ్ కంపెనీ
16/665 సుబేదారుపేటరోడ్డు
నెల్లూరు-1; ఫోన్ 8828

PHILIPS



Miles of music by Philips
New! Philips Car Cassette Players

REDDY & REDDY
TRUNK ROAD
NELLORE
PHONES:
Off: 3666 Resi: 3004

వైరస్ తెగులుతో సున్నా పైరు సర్వనాశనం!

టుంగ్రో వైరస్ తెగులు- మనం వినలేదు, కనలేదు అనుభవించలేదు. హఠాత్తుగా మన జిల్లాపైన దాడిచేసి, ఎడగారు (సేవనిపైరు) కాత్తముండగా సాగుచేసిన జ. ఆ. టి. 2688 పైరును నిర్మూలిస్తున్నది; పచ్చగా కళకళ లాడే పొలాన్ని ఎర్రగా మడిమాడి చేస్తున్నది; రైతును సర్వనాశనం చేస్తున్నది. నెల్లూరుజిల్లా ఎడగారు రైతుకిది కోలుకోలేని దెబ్బకాదు.

ఒకరోజు గూట్ముగూట్ముగా పైరు రంగుమారినట్లు కనపడుతుంది. ఇంకో రోజు పసుపుగా కనపడుతుంది; మరు రోజు ఎర్రగాపోయి, ఆ గూడు గూడు ఎండుగడ్డిగా నేలకు దిగబడిపోతుంది; మొదటిరోజు ఒకటిరెండు గూళ్ళుగా వున్నది. మూడు నాలుగు రోజుల్లో కయ్యంతా వ్యాపిస్తుంది; మరొక రెండు మూడురోజుల్లో పక్కనపైరంతా వివర్ణమై క్రమంగా అణగిపోతున్నది. రైతు ఏదో తెగులని గుర్తించి చర్యతీసుకునేలోగా పైరు కాపాడుకోలేనంతగా ధ్వంసమైపోతున్నది.

విద్యుత్ వేగంతో వ్యాపించే ఈ తెగులుకు 'జాసెడ్స్' అనే పురుగు కారణమట. ఇది వర్షాభావంగన్నారు. కోటి వ్వాటే జీవపురుగుల వరిమాలెంలో

జిల్లాలో రైతాంగం కుంగిపోయింది!

వున్నాయి అవి. అవి రోజుకు మూడు కేజీపైట్ల ప్రయాణం చేయగలవట. దీన్నిబట్టే అది ఎంతవేగంగా వ్యాపించేది తెలుసుగోవచ్చు. రెవ్వపాటులో సూళ్ళూరుపేట మొదలు కోవూరువరకు వ్యాపించిందంటే ఎంత ప్రమాదకరమైందో అర్థమవుతుంది.

ఈ తెగులును వ్యవసాయశాఖవారు గుర్తించారు; తిరుపతి వ్యవసాయ విశ్వవిద్యాలయంవారికో వంపావద్దారు; హైదరాబాదునుండి వరి నిపుణుడు డాక్టర్ హెప్‌ను పిలిపించారు. ఆయన జిల్లాలో 19, 20, 21 తేదులలో పర్యటించి, తెగులుతగిలిన పైరునుచూసి, పెరవి విరిచిపోయాకట; అంటే తెగులువద్ద తర్వాత నాశనంతప్ప నివారణ లేదనేది ఆయన అభిప్రాయం. ఇంతజరిగితే వ్యవసాయశాఖ రైతుకు ఏ చెప్పలేకపోయింది; హెచ్చరించలేకపోయింది. నెల్లూరు వరివరిశోధనాలయం శాస్త్రజ్ఞుడు డాక్టర్ దామోదరనాయుడు, సుబ్బరామరెడ్డిగార్లు జిల్లాఅంతా తిరిగి చూచి, పత్రికాముఖంగా హెచ్చరించిందాకా రైతుకు ఈ తెగులునుగూర్చి తెలియదు. వారి ప్రకటనతర్వాతనే వారి సూచనమేరకు రైతులు మందులు కొట్టడం ప్రారంభించారు.

జిల్లాలో నదివేల ఎకరాలకు పైగా ఈ తెగులువల్ల పైరు నాశనం అయినట్లు చెప్తున్నారు. కాని ఈ విస్తీర్ణం రెండు మూడు రెట్లుగావున్నా ఆశ్చర్యంలేదు. నాయుడుపేట, గూడూరు వాకాడు, నెల్లూరు తాలూకాల్లో ఎక్కువగా వున్నట్లుంది. కోవూరుతాలూకా విడవలూరులో మాత్రం ఈ తెగులు కనపడిందన్నారు. కంటికి కనపడేలోగానే, రైతు గుర్తించేలోగానే జరగాల్సిన నష్టం జరిగిపోతున్నది. ఎన్నిమందులు కొట్టినా, ఎంత నత్రజని వేసినా కోలుకోవడంలేదు. తెగులువల్ల పాడైన గూళ్ళు పోయినా, తక్కిన పైరుకూడా పల్లగారావడంలేదు.

పది పదిహేనురోజుల క్రితం నాటిన పైరును ఈ పురుగు ఆశించడంలేదంటారు. కాని లేతపైరులోకూడా అక్క-

—కొరవ 8 వ పేజీలో

'కొరైజా' కోళ్లఫారాల కొంపముంచింది!

సున్నాపైరును టుంగ్రో వైరస్ తెగులు సర్వనాశనంచేస్తుంటే, కొరైజా, సి. ఆర్. డి. రోగాలు కోళ్ళ పెంపకం దార్లను కూల్చివేస్తున్నాయి.

కోళ్ల పెంపకం ఇటీవల విపరీతంగా విస్తరిస్తున్నది; శరవేగంతో విస్తరించి పోతున్నది. ఈనాడు జిల్లాలో సుమారు పదమూడులక్షల కోళ్ళు వున్నాయని అంచనా. బలహీనవర్గాలవారికి చెందిన 507 కాంప్లెక్సులలోనే సుమారు రెండు లక్షల కోళ్ళున్నాయి.

కోళ్ళకు అకస్మాత్తుగా ఈ కొరైజా, సి. ఆర్. డి. వ్యాధి వ్యాపించింది. టుంగ్రో వైరస్ వలెనే ఇవీ క్షణాల్లో వ్యాపించాయి. ఈరోజు మూడునాలుగు కోళ్ళు మూలుగుతున్నాయనుకుంటే, మరురోజు అన్నికోళ్ళు రొప్పుతున్నాయి. గాలిలో వచ్చేవ్యాధి; ఎంతవేగంగా వ్యాపిస్తుందో వూహించండి. ప్రస్తుతం 13 లక్షల కోళ్ళల్లో 70 శాతం, అంటే సుమారు తొమ్మిదిలక్షలు, ఈ వ్యాధులకు గురిఅయివున్నాయి. అవి మేతతినలేక, నీరు త్రాగలేక బాధపడిపోతున్నాయి; పెంపకందార్లను గుల్లచేసేస్తున్నాయి.

కోళ్ళపెంపకం దారి పెట్టుబడి అవసరమైన పరిశ్రమ వెయ్యికోళ్ళు పెంచాలంటే కనీసం ముప్పయి నలభై వేలపెట్టుబడి కావాలి. మేత, మందులు వగైరాల విషయంలో కోళ్ళకున్న భోగం మనుషులకుకూడా వుండదనుకోండి. అటువంటి కోళ్ళకు జబ్బుచేస్తే ఎంతనష్టమో వూహించుకోవచ్చు. జబ్బుపర్చినవాటిలో గ్రుడ్లకు రాని చిన్నపిల్లలు, గ్రుడ్లుపెడుతున్న పెద్దకోళ్ళు వున్నాయి. చిన్న పిల్లలకు మందులిచ్చి; బలహీనమై ఆలస్యంగా గ్రుడ్లకు వస్తాయి. గ్రుడ్లుపెట్టేవి అయితే, వుత్పత్తి పడిపోతుంది; మందులు మాకులు వగైరాల ఖర్చు మామూలు కోళ్ళపరిశ్రమలో ఒకఅవధ పత్తాని అంచనాప్రకారం ఈ జబ్బువల్ల ఒక కోడికి, అది చిన్నదికాని పెద్దది కాని, పదానది రూపాయిమొదలు ఒక తొన్నరరూపాయ వరకు నష్టం వుంటుందనిఅంచనా. ఈఅంచనాప్రకారం ప్రస్తుతం ఈకొరైజా, సి.ఆర్.డి.వ్యాధులవల్ల పెంపకందార్లకు ఇరవై లక్షలరూపాయల

—కొరవ 8 పేజీలో

జిల్లాలో దాదాపు 20 లక్షలు నష్టం

మద్రాసుకు వెంకటగిరి జరీటోపీ!

వెంకటగిరి చేనేత సహకార సంఘము మద్రాసు కో ఆప్టెక్స్ వారికి కూ 30 లక్షల ఖరీదుచేసే జహాదక్కని జరీఅంచు కుచ్చులటోపీ వేశారట. ఐతే అరవపోరదయి అంత సులువుగా బోర్లా పడ్డారా? మొదట మోసపోయినా, తర్వాత తెలుసుకొని ఆ కుచ్చులటోపీని యథాతథంగా తిప్పిపంపించేసి ప్రమాదంనుంచి క్షేమంగా బయటపడ్డారట.

వెంకటగిరిలో సుమారు 12 చేనేత సహకారసంఘాలున్నాయి. వాటిలో కొందరకు లోగన్ పత్యులున్నారు; మాస్టర్ వీవర్లనబడేవారు ఈ సొసైటీల పేరుతో ప్రభుత్వం నుంచి సహాయంపొంది, చేనేతకారుల శ్రమను దోచుకొంటూ లాభాలార్జిస్తున్నారు- అందరూకాదు, కొందరు. ఈ సొసైటీలంటేనే పత్యుంచేత చేనేతవస్త్రాలు- ముఖ్యంగా జరీచీరెలు- నేయించి, వాటిని ఆప్కో-సంస్థకు విక్రయించి లాభాలతోపాటు, రిబేటు, అప్పసప్పుల వగైరా వసతులకూడా పొందుతుంటారు. ఈవిధంగా కొన్ని సొసైటీలు మాస్టర్‌వీవర్ల చెప్పుచేతల్లోవుంటూ బాగా లాభాలు సంపాదిస్తున్నాయి.

సరే; అది అటుంచండి, అసలింతకూ ఇప్పుడు జరిగిందేమిటంటే, శ్రీ వెంకటేశ్వర వెంకటగిరి చేనేత సహకారసంఘం అనే సొసైటీ నాలుగునెలల కిందటజాలోలు మద్రాసు కోఆప్టెక్సుకు రుపీలక్షలు ఖరీదుచేసేగుడ్డలు సరఫరా చేసిందట. కనీసం ఆప్కోవారికో మాటైనాచెప్పకుండా, నేరుగా కోఆప్టెక్స్‌తో లావాదేవీలు ఏర్పరచుకొని గుడ్డలు పంపిందట. మద్రాసు కోఆప్టెక్స్‌వారు అవరుకు తీసుకొని అమ్మకానికి విడుదల చేయబోయేసరికి అసలుబండారం బయటపడిందట.

అవి చేనేతగుడ్డలు కావట. బెంగుళూరులో కొన్న మిల్లుగుడ్డలట. మిల్లుగుడ్డలు కొని వెంకటగిరి చేనేత వస్త్రాల పేరుతో దగాచేశారన్నమాట, అందువల్ల అధికలాభాలతోపాటు, రిబేటు వగైరాకూడా పొందేవారన్నమాట, ఐతే మద్రాసు

—కొరవ 10 వ పేజీలో

జిల్లా వార్తలు

రెండు రోజుల్లో నాలుగు ప్రమాదాలు

ఆదివారం రాత్రి, సోమవారం ఉదయం-ఈ రెండురోజుల్లో జిల్లాలోనాలుగు ప్రమాదాల్లో నల్గురు మరణించారు.

24 తేది రాత్రి గుండాలమ్మపాలెం వద్ద స్కూటరు రెండెద్దులబండి ఢీకొని పి. రవీంద్రనాథ్‌రెడ్డి అనే 30 ఏళ్ళ యువకుడు గాయపడి, హాస్పిటల్లో చనిపోయాడు. రవీంద్రనాథరెడ్డి అవేర్ సంస్థలో అసిస్టెంట్ ప్రాజెక్టాఫీసరట. రాత్రి అవేర్ సమావేశంనుంచి కావలి తిరిగి నెల్లూరువస్తుండగా స్కూటర్‌లైట్లు పోయాయట. అచీకట్లో రెండెద్దులబండికి గుద్దుకొన్నాడు.

రవీంద్రనాథ్‌రెడ్డి బృందావనం పెట్రోలుబంకు యజమాని, కె.వి.ఆర్. అల్లుడు శ్రీ రాధాకృష్ణారెడ్డి అల్లుడు. పాపం. పెళ్ళయి సంవత్సరమేనట; రోజులవయస్సున్న కొడుకట. మృత్యువు ఎంత నిర్దయో చూడండి.

అదేరాత్రి బుచ్చివద్ద మరొక స్కూటర్ ప్రమాదం. వేమూరి మోహన శాస్త్రి (38) అనే విస్సులబాలు చెంది వ్యాపారి చనిపోయాడు, ల్లా జరిగిందో


—కొరవ 8 పేజీలో

B.Ed., కోర్సు
ప్రైవేటుగ ఒక సంవత్సరపు B.Ed., కోర్సులో చేరండి !
పాస్ గ్యారంటీ !! — వివరములకు : ప్రిన్సిపాల్
యూనివర్సల్ కాలేజి
ఆవారివీధి, నెల్లూరు నుండి పొందండి.



HALLWYN
2000 SL REFRIGERATORS
NOW with Japanese technology!
AUTHORISED MAIN DEALER FOR SALES AND SERVICE
BABU ELECTRONICS
KAPU STREET NELLORE PHONE

తెలుపులలో అన్నిటిని మించిన తెలుపు
సాటిలేని తెలుపు
నెరోలాక్ అల్ట్రావైట్
డిస్ట్రిబ్యూటర్స్
శ్రీ వెంకటరమణా పెయింట్స్ స్టోర్సు
ఫోను 5308 సంతపేట నెల్లూరు



అన్ని స్కూళ్ళ, కాన్వెంట్ల యూనిఫారం వస్త్రములు
కాటన్స్, టెరికాటన్స్‌లలో లభించును.
బిన్ని, విమల్ యూనిఫారం వస్త్రములు మిల్లుధరలకే లభించును.
VIMAL అధరైజ్‌డ్ షోరూం
విమల్ సిల్క్ హౌస్
కాపువీధి, నెల్లూరు-1 ఫోన్: 5420

నెల్లూరు వార్తా విశేషాలు
విలేఖరి

పదవతరగతి పరీక్షాఫలితాలు

పదవతరగతి పరీక్షఫలితాలు - శంషా బాద్ మహాబూబ్‌నగర్ ... జిల్లాలో ... తెలంగాణాలో మొత్తం మీద 30.4 శాతం పాసయ్యారు.

పరీక్షఫలితాలు ... ఆశించినవిధంగా లేకపోయినా ... ప్రాంతాల్లో విద్యార్థులు ...

క్రాంప్టన్ గ్రీవ్స్ ఫాన్‌లు పనివాడినదినంతో వాటికవే సాటిమరి-
పళ్ళకెళ్ళు నడుస్తాయి మరి



విద్యుత్‌ను అతి తక్కువ ఖర్చు అన్నిటికన్నా తక్కువ ■ మరింత ఎక్కువ గాలినిస్తుంది ■ దృఢమైన మోటరు ■ డబుల్ బాల్ బేరింగులు ■ ఎంక్లోస్డ్ పెయింటింగ్.

క్రాంప్టన్ గ్రీవ్స్ లిమిటెడ్

OBM/7467/TL

ఆథరైజ్డ్ డీలర్
సాయినాథ్ & కంపెని
(SALES & SERVICE)
ట్రంక్‌రోడ్ - నెల్లూరు-1
Estd.: 1939 Phone: 5078

స్కూలు	పరీక్షకు హాజరైన వారు	ప్యాసైన వారు	శాతం
నెల్లూరు:			
వి. ఆర్. స్కూలు	59	40(23)	81
ఎ. సి. నగర్	62	29(10)	47
మూలపేట			
బాలికలు	69	29(13)	42
పంతపేటమూలపేట	77	28(10)	37
వెంకటేశ్వర	109	37	38
వి. ఎ. ఎం.	251	71(21)	28
బి.వి.ఎస్ గర్ల్స్	195	51(16)	26
కస్తూరిదేవి	137	27(8)	19
మూలపేట			
జి. ఎస్. ఆర్	136	28 (8)	21
రంగనాయకుల పేట	75	5(1)	7
కావలి:			
విశ్వోదయ (బాలుర)	183	94	52
„ (బాలికలు)	98	50	51
ఎ. బి. ఎం.	178	48	28
జి. వి.	170	27	17
ఇతరస్కూల్సు:			
రేపూరు	59	49(16)	83
సైదాపురం	61	48(9)	79
కలిగిరి	66	38(6)	57
చింతలపాలెం	54	4	7
బిరదవోలు	33	1	3

ఇంటర్ ఫలితాలు

ఇంటర్మీడియెట్ పరీక్ష ఫలితాలు మాకు అందినవి ఇవి—

జవహర్‌భారతి	648	298	46
వి. ఆర్. డబ్ల్యు	436	154(40)	36
ఎగా. వి. ఆర్.	215	75(24)	35
గూడూరు ఎస్.కె.ఆర్.	303	74 (18)	24
కావలి ఎ బి.ఎం.	184	37	20

లేబూరు హత్య

ఇందుకూరుపేట తాలూకా లేబూరులో 22 తేదీ రాత్రి దొడ్ల శేషారెడ్డి అనే వరహాళ్ళ యువకుణ్ణి దారుణంగా గొడ్డలితో నరికారు. శేషారెడ్డి అర్ధరాత్రి ఊరి బయట పొలాల్లో ఒంటరిగా వడ్లరాశివద్ద కాపలి పడుకొన్నాడట. ఉదయం చూసేవరికి చచ్చిపడివున్నాడట. శరీరంమీద అక్కడక్కడా గాయాలు, రక్తపు మరకలు వున్నాయట.

హంతకులెవరైందీ, హత్యకు కారణమేమిటన్నది ఇంతదాకా నిర్ధారణకాలేదు. ఊళ్లో పార్టీలున్నాయి; హతుడు నర్సింగ్ పార్టీకిచెందినవాడట. అతనిలు హత్యకు కారణమైవుండొచ్చునని అనుమానిస్తున్నారట. ఎదుటి పార్టీకిచెందిన వర్గనిని అంతేకాకపోయినా తీసుకొన్నారట కూడా. ఐతే పార్టీలున్నమాట నిజమేఅయినా అప్పటికిప్పుడు కక్ష్యలేమీ లేవని కూడా అంటున్నారు.

శేషారెడ్డికి ఒక మహిళతో సంబంధంవుందని; ఆకారణంగా హత్య జరిగివుండవచ్చునని కూడా వినవస్తూంది.

హత్యకు దారితీసినబాకీ!

బాకీ అంటే వందలూ వేలూకాదు. ముప్పై నలభై రూపాయలు, అది ఒకనిండు ప్రాణాన్ని హతమార్చింది బుచ్చిలో!

బుచ్చి దర్గాంమ సెంటర్‌లో వరొటా వండ్లు అమ్ముకునే షేక్ ఖాదర్‌బాషా వద్ద కొంతకాలం క్రితం మున్సిపాలిటీలో షేక్ అబ్దుల్‌ఖాదర్ వద్ద పండ్లు కొనుక్కొని, రూ 40 లు బాకీపడ్డాడట. 24 తేది సాయంకాలం అబ్దుల్‌ఖాదర్, అబ్బాస్ కలసి ఖాదర్‌బాషాను బాకీ తీర్చలేదేమని అడిగారట. వంటల్లవ్యాపారంలో నష్టంవచ్చింది; కాస్త నిదానంగా చెల్లిస్తానని, అతను చెప్పాడట. అది చివరికి చివరికి గాలి వానైంది మాటామాటా పెరిగి చేతులుకలవుకోవడం దాకా పోయిందట. ఖాదర్‌బాషా అన్న షేక్ రహంతుల్లా అ ప్రక్కనే మైక్‌సెట్ బాడుగకిచ్చే అంగడి పెట్టుకొనివున్నాడట. అతను పోట్లాట కల్పించుకొని, ఇద్దరు సాయిబుల్ని మందలించ బోయేవరికి, వాళ్ళు అతన్ని కింతపడేసి కాళ్ళచేతులా కొట్టారట. ఆ దెబ్బలకు రహంతుల్లా అక్కడే చనిపోయాడు; నిందితులు బాలికి బుద్ధిచెప్పారు. ఇంతదాకా అంతు తేలు.

o o o

బుచ్చిలో 7 తేది రాత్రి ఎం. ఆర్. సుబ్రహ్మణ్యంనాయుడు అనే కల్లువ్యాపారిని హత్యచేసింది అతని ఉంపుడుకత్తె పరమమ్మ, ఆమె ప్రియుడు రమేష్ అని తేలింది. వీళ్ళ ఇద్దరూ పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో నగలు అమ్మటో కుంటే పట్టుకొన్నారు. ఆనగలు నాయుడివని తేలిందట. ఇద్దర్నీ అరెస్టుచేశారు.

సంతాపం

బుచ్చి దొడ్ల కుటుంబంలో పెద్దవారు విద్యావంతుడు, బుచ్చి శ్రీ రాజా కోదండరామస్వామిని దాతనుచేసినవ్యక్తి శ్రీ డి. ఎం. కె రెడ్డి (86) 18 తేదీ దివంగతులైనారు. ఆయనకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు వున్నారు. డి. ఎం. కె రెడ్డిగారు ఆరోజులలోనే కార్నెల్ యూనివర్శిటీలో ఎం.ఎస్ సి. డిగ్రీని, ఢిల్లీలో వ్యవసాయ శాస్త్రంలో డిప్లొమాను పొందినవారు. వివాదరహితుడు.

వారి కుటుంబానికి మా సానుభూతి.

బజారు ధరలు

మొలగొలుకులు (పుట్టి)		1835.00
2606	..	1370.00
ఐ ఆర్. 20	..	1300.00

దేవరాయ ఏజన్సీస్
H.O. పొగతోట, నెల్లూరు ఫోన్-4543
బ్రాంచ్: ట్రంక్‌రోడ్, దర్గామిట్ట
స్టాకిస్ట్స్
పనిసి సిమెంట్

శ్రీ లీలామహల్ (ఎ.సి) నెల్లూరు
తే 29-6-84 నుండి (ఉదయం ఆటతో)
కడుపుబ్బ నవ్వించే హాస్యరస ప్రధానమైన చిత్రము
ఎ స్టిచ్ ఇన్‌టైమ్

స్నేహానికి ప్రతిరూపం - సౌహార్దానికి ప్రతిబింబం
మా చిరునవ్వుల చెలికాడు - మా మధురస్మృతులతో చిరంజీవి

శ్రీ చిర్రా రవీంద్రనాథ్ రెడ్డి
(పెయ్యలపాళెం)

25-6 84 మోటర్‌ప్రమాదంలో తనువు చాలించాడు. ఆయన దివ్యస్మృతి కి మా స్నేహ నివాళి

కోవల - వసంత్ - కృష్ణప్రసాద్ - శ్యాం - పి. వి. - చంద్రశేఖర్ - సుధాకర్ -
గోపి - శీనయ్య - మహీధర్ - సుందర్ - నందకుమార్ - దయాకర్ - ప్రభాకర్

విజయభాస్కరరెడ్డి (మొదటిపేజీ కొరవ)

కాలం, పంచెకట్టుతో, గౌరవప్రదమైన కారణం, దొరికితే అపార్టీకి గుడ్‌బై కొట్టాలని చేరడానికి ప్రయత్నించారా లేక చెప్పారని అంటారు. ఒకరంటే ఒకరికి పడనివారు ఇద్దరూ మళ్ళీ ఒకే పార్టీలోకి రావడం పుత్తడము కొనితెచ్చుకుంటారా! అందుకోవచ్చు: ఇందులో కొందరు పెల్చిపోవచ్చు. అందులో కొందరుపోవచ్చు. అటువంటి పరిణామం అసంభవమేమీ కాదుగదా! తెలుగుదేశీయుల అంతరంగికోద్దేశ్యాలు, పైఎత్తులు ఎట్లున్నాయో ఏమోగాని, విజయభాస్కర రెడ్డిగారు మాత్రం కాంగ్రెస్‌లోని తన కసితీర్చుకోడానికి, లక్ష్యాన్ని నెరవేర్చుకోడానికి తెలుగుదేశంలోని ఈ రెండు వర్గాలను వినియోగపెట్టుకోవాలనుకుంటున్నారని రాజకీయ పరిశీలకుల ఊహ. తెలుగుదేశాన్ని వదిలి, కాంగ్రెస్‌లో పునఃప్రవేశించడానికి వారు తహతహలాడుతున్నా, విజయభాస్కరరెడ్డిగారు వారి పిలకట్టి, కాంగ్రెస్ నుండి తమ ప్రస్థానానికి కారణమైన వాతావరణాన్ని, అడ్డంకులను తొలగింపజేయడంద్వారా తెలుగుదేశీయులను కాంగ్రెస్‌లో చేర్పించడానికి గట్టిప్రయత్నమే చేస్తున్నారనిఅంటున్నారు. వారికి వ్యతిరేకంగా వున్న వాతావరణము, అడ్డంకులు ఏమిటంటారా? ఆ కథ, లేదా కుట్ర ఇంకొంత స్పష్టంగా దృగ్గోచరమైన తర్వాత వివరిస్తాము.

జిల్లా తెలుగుదేశంలోని ఒక నాయకుడు హఠాత్తుగా ఈమధ్య ఢిల్లీయాత్ర చేసివచ్చారు. కారణాలు ఏవేవో చెప్తారు; వాటి నిజానిజాలను మనం దృష్టవరచుకో లేముకాని, ఆయన యాత్ర ఒంగోలు పార్లమెంటుసీటు కాంగ్రెస్ అభ్యర్థిత్వానికని విషయజ్ఞులంటున్నారు. అట్లనేతెలుగు దేశంలోని ఇంకొవర్గంనాయకులిద్దరు వేరు వేరుసందర్భాలలో, ఇష్టాగోష్ఠిమాటలలో ఈసారి జనార్దనరెడ్డికి ఎం. ఎల్. సి. అభ్యర్థిత్వంరాదు అని ఖండితంగా చెప్పారంటారు. జనార్దనరెడ్డికికూడా తెలియని అవిషయం వారికెట్లా తెలిసింది? ఎవరిద్వారా తెలిసింది? ఈ సందర్భంలో విజయభాస్కరరెడ్డి పేరే వినబడుతున్నది. ఇందులో ఒకవేళ జనార్దనరెడ్డి ఒంగోలునుండి పార్లమెంటుకు పోదలిస్తే, దానికికూడా ముందరకాళ్ళకు బంధాలువేసే కుట్రకూడా వున్నదా అని రాజకీయజ్ఞులు శంకిస్తున్నారు. కాని రాష్ట్ర రాజకీయాలనుండి పారిపోవాలని కాని, పార్లమెంటువంటి పదవులకు ఆరాటపడాలనే ఉద్దేశ్యం జనార్ధనరెడ్డికి వున్నట్లులేదు. మొన్న నెల్లూరు పత్రికా విలేకరుల సమావేశంలో జనార్ధనరెడ్డి తన ఈ వుద్దేశ్యాన్ని నిర్ద్వంద్వంగా వెల్లడించారు.

జిల్లా తెలుగుదేశం వర్గాలను విజయభాస్కరరెడ్డి ప్రోత్సహిస్తున్నాడనడం నిజమైతే అది కాంగ్రెస్‌వారులను అవమానపరచడం, జిల్లాలో కాంగ్రెస్‌ను బలహీనపరచడమేనని కాంగ్రెస్‌వాదుల అభిప్రాయం. విజయభాస్కరరెడ్డిగారు, కాంగ్రెస్ అధిష్ఠానవర్గం ఈ వాస్తవాన్ని గుర్తించాలని వారికోర్కె.

పడుగుపాడు గ్రామపంచాయితీ

టెండరు నోటీసు

Rec. No. 88/84 A **Dated 27-6-84**

నెల్లూరు జిల్లా, కోవూరు తాలూకా, పడుగుపాడు గ్రామపంచాయితిలో యీ క్రింది పనులు చేయుటకు సీల్డు టెండర్లు తే 12-7-84 ది తేస్త వారము మధ్యాహ్నం 2 గంటలవరకు తీసుకొనబడి అదేరోజున మధ్యాహ్నం 2-30 గంటలకు హాజరుకాబడిన టెండరుదారుల సమక్షములో తెరువబడును. టెండర్లు దాఖలుచేయకోరువారు ఆయాఐటములకెదురుగా నిర్ణయించిన ధరావత్తు చెల్లించి రశీదు టెండరుకు జతపరచవలయును. ధరావత్తు చెల్లించని టెండర్లు పరిగణనకు తీసుకొనబడవు. మిగిలిన విషయములు కార్యాలయము పనిచేయువేళలలో తెలుసుకొనవచ్చును.

వ నెం	పని వివరములు	ఎస్టిమేటు విలువ	చెల్లించవలసిన ధరావత్తు
1)	పాతహరిజనవాడ 0/4 నుండి 0,8 వరకు రోడ్డు రిపేరు చేయుట	రూ. 10,000/-	250/-
2)	కొత్త హరిజనవాడ నుండి పాతహరిజనవాడ 0/8 వరకు రోడ్డురిపేరు చేయుట	10 000/-	250/-
3)	పెద్దపడుగుపాడులో గొల్లప్రోలు రమణయ్య ఇంటినుండి పంచాయితి బావివరకు గ్రావెలు రోడ్డు నిర్మించుట	2000/-	50/-
4)	పెద్దపడుగుపాడులో సయ్యద్ అహమ్మద్ యింటినుండి షేక్ ఖాదర్‌బీబీ యింటి వరకు గ్రావెలురోడ్డు వేయుట	1800/-	45/-
5)	పడుగుపాడు పంచాయితి ఆఫీసు ఆవరణ ములోనున్న P.W.S మోటారునకు షెడ్డు నిర్మించుట	8000/-	200/-
6)	పెద్దపడుగుపాడులో బైపాస్ రోడ్డు దగ్గర బోరువెల్లు రిపేరుచేయుట	2000/-	50/
7)	పడుగుపాడు పంచాయితి ఆఫీసు ప్రక్కన బోరువెల్లు రిపేరు చేయుట	1900/-	48/-
8)	పుట్టయ్య మఠంవద్ద బోరింగు పంపు రిపేరు చేయుట	1000/-	25/-
9)	పెద్దపడుగుపాడులో మసీదు దగ్గర నుండి బైపాస్‌రోడ్డు వరకు మురికి కాలువ రిపేరు చేయుట	10,000/-	250/-
10)	పెద్దపడుగుపాడులో యాదవపుంవారి వీధికి పోవు దారిలోవున్న సైడుకాలువకు బండలు వేయుట	1800/-	45/-
11)	R F రోడ్డుదగ్గర శ్రీ పీలూరు సుబ్బయ్య ఇంటి నుండి పారుదల కాలువ వరకు సైడు కాలువ రిపేరు	1000/-	25/-
12)	R F రోడ్డులో శ్రీ పడెం క్రిష్ణారెడ్డి ఇంటి నుండి పారుదల కాలువ వరకు సైడుకాల్వ రిపేరు	800/-	20/-
13)	చిన్నపడుగుపాడులో శ్రీ దుత్తా నారాయణ ఇంటిసమీపమున సైడుకాల్వపై బండలువేయుట	650/-	18/-
14)	పెద్దపడుగుపాడులో శ్రీ పాళెం రమణయ్య యింటిదగ్గర వున్న పంచాయితి బావిప్రక్క కాలువపై బండలు వేయుట	600/-	15/-
15)	చిన్నపడుగుపాడులో శ్రీ పల్లెపు పొలయ్య యింటిదగ్గర సైడుకాలువ రిపేరుచేయుట	500/-	13/-

పవని నరసింహారావు
కార్యనిర్వహణాధికారి

జనరల్ నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియ జేయడమేమనగా నాకక్షిదారులైన 1. శివారెడ్డి బుజ్జమ్మ, ఆమె కుమార్తె 2. శివారెడ్డి సులోచనమ్మ ఆమెకుమారుడు 3. శివారెడ్డి రాజశేఖరరెడ్డిగార్లకున్ను, వదరు బుజ్జమ్మ మూడవకుమారుడు శివారెడ్డి గోపాలరెడ్డి కిన్నీ తగాదాలు వున్నవి. సైతగాదాలను పురస్కరించుకొని, శివారెడ్డి గోపాలరెడ్డి మాకక్షిదారుల ఆస్తులలో భాగమున్నదని చెప్పుకుంటూ మాకక్షిదారుల ఆస్తులను అమ్మప్రయత్నము చేయుచున్నట్లున్నూ, పత్రములు సృష్టించుచున్నట్లు తెలియుచున్నది. కాన ఎవ్వరైన నా కక్షిదారుల ఆస్తిని గోపాలరెడ్డివద్దకొనిన ఆట్టివిక్రయములు, వరాధీనములు చెల్లనేరవు.

—కె వి రమణయ్య
అడ్వకేటు

మిద్దె యిల్లు అమ్మబడును

నెల్లూరు-2 వేమ్బుగార్డన్సులో డోర్ 16-794 నెంబరు యిల్లు (శ్రీ బేబూరు గోవిందురెడ్డి ఇంటికెదురు) ఆత్మకూరు బస్సుస్టాండుకు దక్షిణం రెండవవీధి. ఎర్రరంగుగలది సుమారు 5 లక్షలు చేయగలది. ధర తగ్గించబడును (న్యాయంగా) అన్నివసతులున్నవి ఇంటివద్ద శ్రీ సుబ్బులింగుగారితో పూర్తి సంప్రదించుడు.

టెండరు ప్రకటన

ఇందుకూరుపేట తాలూకా తోటపల్లి గూడూరు బిట్-II గ్రామపంచాయితీకి 4 అడుగుల నిల్వేనియాట్యూబ్ లైట్లసెట్లు 4 కవరింగ్ మరియు పైపు వైరుతోటి వీధిలైట్లు సప్లయిచేయుటకు 10-7-84 తేది ఉదయం 8 గంట లోగా రు. 25/- లు ధరావత్తు చెల్లించిన ఎంక్లెక్‌కల్ షాపులవారినుండి టెండర్లు కోరబడుచున్నవి.

—కె. చంద్రశేఖరరెడ్డి
సర్పంచ్

నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి

సైన్సు అండ్ ఆర్ట్సు కళాశాల

విద్యానగర్, వాకాడు తాలూకా, నెల్లూరుజిల్లా

పై కళాశాల వేసవి సెలవుల అనంతరము 9-7-84 తేదీనుండి పునఃప్రారంభింపబడును. జూనియర్ ఇంటర్మీడియట్ మరియు మొదటి సంవత్సరము బి.ఏ. బి.యస్సీ బి.కాం డిగ్రీ కోర్సులలో చేరగోరు విద్యార్థినీ విద్యార్థులనుండి దరఖాస్తులు కోరడమైనది. దరఖాస్తు ఫారము కాలేజి ఆఫీసువద్ద రూ.6.00 చెల్లించి పొందవచ్చును. పోస్టు ద్వారా దరఖాస్తుఫారమును తెప్పించుకొనగోరువారు రూ 7-00 ప్రిన్సిపాల్, యస్.వి.కె.ఆర్. సైన్సు మరియు ఆర్ట్సు కళాశాల, విద్యానగర్, నెల్లూరుజిల్లా, వారికి మనిఆర్డర్ (యం.ఓ.) చేసి పొందవచ్చును.

విద్యార్థినీ విద్యార్థులకు ప్రత్యేక హాస్టలు వసతులు గలవు.

పూర్తిచేసిన దరఖాస్తులు ఆయా పరీక్షాఫలితాలు ప్రకటించిన 15 రోజులలోగా కళాశాల ఆఫీసుకు చేరవలెను,

విద్యానగర్
తేది 27-6-1984

యస్. పద్మనాభరెడ్డి
కరస్పాండెంట్

ఉత్తరక్రియలు

మా పినతల్లిగారైన (కాకాణి శేషురెడ్డిగారి భార్య)

సీతమ్మగారు

21-6-84 తేదిన స్వర్గస్తురాలైనది.

3-7-84 తేది నిలుపు. 4-7-84 తేది ఎత్తురేవు

నెల్లూరు, శ్రీనివాస అగ్రహారంలో నా స్వగృహమున జరుగును.
కాన తెలియజేయడమైనది.

ఇట్లు,
కుమారుడు- గణేశం వెంకటశేషారెడ్డి
వ.జావతమ్మ - మేనకోడలు మరియు మనుమలు, మనుమరాళ్ళు

సూళ్ళూరుపేట డిస్ట్రిక్టు మునసబుకోర్టులో

E. P. 40/81 **O S. 26/76**

ఆంధ్రప్రదేశ్ స్టేటు ఎలక్ట్రిసిటీబోర్డు రెప్రజెంటెడ్ బై అసిస్టెంటు, అకౌంట్సు ఆఫీసరు. — వాది (D.H.)

V.S.

మీజూరు సుబ్బరామిరెడ్డి, వగైరా — J DR. L. Rs

యీ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని సైకోర్టు ఆవరణములో తే 9-7-1984ది పగలు 10 గం॥ మొదలు సాయంత్రం 5 గం॥ల లోపల డిస్ట్రిక్టుమునసబుగారివలన బహిరంగముగా యాలము వేయబడును.


షెడ్యూలు

నెల్లూరు డి.టి. యిలాకా సూళ్ళూరుపేట సబ్ డి.డి.లో చేరిన వాటం బేడుగ్రామంలో మీజూరు మునుస్వామిరెడ్డిగారి పేరగల

పట్టానెం	సర్వే.నెం	విస్తీర్ణం	D H R విలువ
169	136/7 మెట్ట	య. 0.07 కు 0.028 H	రు. 35/-
169	61/ మాగాణి	య. 3.01 రు 1.204 H	రు. 301/-
169	61/3 మాగాణి	య. 1.17 రు 0.468 H	రు. 117/-

ఈ ఆస్తిపై వాటంబేడు సహకార్ద పరపతి సంఘము వాయిదాచేసె భూమి తనకాల్లాంకువారి ఆధుమానముకు లోబడి

వి. సుందరరాజ
వాది (D H) తరుపు అడ్వకేటు

Kelvinator
REFRIGERATORS
&
DEEP FREEZERS.
at lowest prices!

AUTHORISED MAIN DEALER
FOR SALES AND SERVICE
SAI NATHAN & COMPANY
TRUNK ROAD NELLORE PHONE 4212 5071

వైరస్ తెగుళ్లు (5 పేజీ తరువాత)

రక్కసా ఆ తెగులు సూచనలు కనపడు తున్నాయి. 'బాపెల్స్'పురుగును చంపడ మొక్కలకే వేయగలిగినవని అట. అది సాధ్యమా అనేది వేరేసంగతికాని, దానికి మందు శాస్త్రాగా కొట్టుకోవడానికి అనేక మందులను సూచిస్తున్నారు. యూరియా, సూపర్‌ఫాస్ఫేట్, పొటాష్, మ్యూరియేట్ గుళికలను మన దేశ వాతావరణస్థానం శాస్త్రజ్ఞులు సూచించారు. ఒక వ్యవసాయాల పెద్దలకిచ్చే ఉన్నత్యతి. మ్యూరియేట్ గుళిక అయితే ఎకరాకు 12 కిలోలు. టిమ్మెట్ గుళికలైతే ఎకరాకు 6 కిలోలు: ఒకటింటు పిచికారీ మన(క్రాన్ రేకు కారబాన్ అయితే 1 1/2 మి. లీ. మందు. మెటా సిస్టాక్స్ అయితే 3 గ్రాములు కారాన్ అయితే 2 1/2 మి. లీ. మందు మెనక్రాన్ 1/2మి లీ మందు, ఎండోసాల్ఫాన్ 1/2మి లీ మందు మెటాసిస్టాక్స్ 1 1/2 మి. లీ. మందుకలిపి, నారుమడికైతే 200 లీటర్ల నీటిని 30 రోజులకు 100 లీ, నాటిన 30-50రోజులమధ్య 200 లీటర్లు, 60 రోజులపైన 250 లీటర్ల మందు కలిపి పిచికారీ ఎకరాకు కొట్టాలని వ్యవసాయ శాఖవారి సూచన.

అతివృష్టికి పెంట్రిపలిలో మొలగొలుకు పోయింది; ఇప్పుడు కుంగ్రో తెగులుతో 2500 పోయింది. ఒక రైతులు కోలు కొనేదెట్లా కష్టం. అన్నిరకాల అప్పు వసూలుదార్ల విర్బంధాలను తట్టుకునే దెట్లా?

వ్యవసాయశాఖ తగిన సమయంలో ఈ తెగులుకనూర్పు హెచ్చరించివుంటే ఇంతభారీగా నష్టం జరిగివుండేదికాదు. కాని అది విఫలమైంది.

ప్రమాదాలు

(6 వ పేజీ తరువాత)

గాని రాత్రి విజయవాడనుండి వెళుతున్నవారివి ప్యాడిక్ టీకొట్టింది. మ్యాడిక్ ఆ బాబ్బి, మోహన్‌రావులు మంచి గాయాలు తగిలాయి; నెల్లూరు పెద్దాస్పత్రిలో చేర్చారు.

25 తేది తెల్లవారి వాడరేవులపాలెం వద్ద లక్ష్మి అనే పదేళ్ల అమ్మాయి లారీ క్రిందపడి చనిపోయింది. ఆపాప ది తూర్పుగోదావరిజిల్లా అట. బా రి స్టా న్స్ లో తిరుపతికివెళ్తా, తిరుమల కొండకువెళ్లకోసం వాడరేవుపాలెంవద్ద ఆగారట. రోడ్డు దాటబోతుంటే లారీ మితిమీరంగావచ్చి గుద్దేసిందట. ఆ తిర్ల అక్కడికక్కడే చనిపోయింది. లారీ ఆగలేదు.

అదేరోజు ఉదయం 11 గంటలప్పుడు కావలి ప్రభుత్వాస్పత్రి ఎదుట ఓ. దేవి యెల్ అనే 14 ఏళ్ళ పిల్లవాడు లారీక్రింద పడి చనిపోయారు. ఆ అబ్బాయి సైకిల్లో పోతున్నాడట; ఎదురుగా వస్తున్న ఎద్దుల బండిని తప్పించుకోడానికి సైకిల్ దిగబో తుండగా లారీక్రింద పడ్డాడట, డ్రయి వర్ను అరెస్టుచేశారు. ఆ పిల్లవాడు రిక్షా తొక్కి బ్రతికే పేద అరుంధతీయుడట.

కాంగ్రెస్ భవనం

(2 వ పేజీ తరువాత)

శ్వర్లు, దబువాసి బాలయ్యరెడ్డి, మువ్వాల రెడ్డి వెంకటకృష్ణయ్య, ఎస్.ఆర్.రెడ్డి, వాకాటి తిరుపాలురెడ్డి దేగా రామగోపాల రెడ్డి.

పొత్తూరు అయ్యన్నరెడ్డి, కంచర్ల పిచ్చయ్యరెడ్డి, తిరువీధి వెంకటకృష్ణం రెడ్డి, యల్లవల్లి గోవిందురెడ్డి, టి.వి. చలమారెడ్డి (వింజమూరు) గారలు తలా వెయ్యరూపాయలు ఇచ్చారు.

భవనవిరాళాల నిధికి మొట్టమొదటి విరాళం కొడవలూరు రాధాకృష్ణారెడ్డి (కోట) గారిది. ఆయన రూ 750 లు ఇచ్చారు. ఆకనుండు వెయ్యిరూపాయలు. అంతకుమించి విరాళాలిచ్చిన వారి పేర్లుమాత్రమే ప్రకటించగలం. స్థలాభావమే కారణం.

పంచాంగం

ఆషాఢమాసము

జూన్ 30 తేది నుండి జూలై 28 తేది వరకు ఆషాఢమాసము.

తిథులు

జూన్ 30 శని ఆషాఢ శుద్ధ పాడ్యమి
ఉ. 7-5 వ విదియ తె. 5-40 వ.
జూలై 1 ఆది తదియ రా 3-52 గం.వ.
2 సోమ చవితి రా. 1-30 గం. వ.
3 మంగళ పంచమి రా. 11-12 గం.వ.
4 బుధ షష్ఠి రా. 8-40 గం. వ.
5 గురు సప్తమి సా. 6-13 గం. వ.
6 శుక్ర అష్టమి వ. 3-45 గం. వ.

—నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి

చీకటి పారిపోయింది

కాంతి పావురం వాలిపోయింది
వెలుగుల వరిషగాల వంచిత పేదరికం పువ్వులా
మందికి అందుర్ని పెంచిన మహాత్ముల చిరునవ్వులా—

పడమర కర్పుగా నవ్వుతోంది
కుత్సితానికి గొడుగులా
వచ్చి నెత్తుటిమడుగులా—

ఆకసం అవులించింది
కుటిల స్వార్థపు జురదలా
కటిక చీకటి వరదలా—

ఆకొట్టుకొంటోంది
చీకటితోపోరాడే జ్యోతిలా
సుడిగాలికి ఊగాడే పీరిలా—

ఆశయం వెన్నుతట్టింది
సమరభేరీఘోషలా
కవితకందని భాషలా—

చైతన్యం నదుంకట్టింది
అవినీతికి గుతిపెట్టిన నాతిలా
అధర్మంపాలి మహమ్మారిలా—

చైతన్యం జ్వలించింది
ప్రళయకాలాభీల దావాగ్నికీలలా
కడతిలో విపదించు బడబాగ్నిజ్వాలలా—

అభ్యుదయం రహిస్తుంది
వేకువ తొలిపొద్దులా
వెలుగుల సరిహద్దులా—

—వెన్నెలకంటి రాజేశ్వరప్రసాద్

●● ఉత్తరక్రియలు



దొడ్ల ముద్దుకృష్ణారెడ్డి

(వంశపారంపర్యపు ధర్మకర్త)

శ్రీ కోదండరామస్వామి దేవస్థానం, బుచ్చిరెడ్డిపాళెం

18-6-84 తేది స్వర్గస్థులైనారు.

వారి పవిత్రాత్మకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

వారి ఉత్తరక్రియలు

1-7-84 తేది ఆదివారం నిలుపు

2-7-84 తేది సోమవారం ఎత్తుదేవ

బుచ్చిరెడ్డిపాళెంలో స్వగృహమున జరుగును.

—కుటుంబ సభ్యులు

త్వరలో కొంతమంది తారలకు కల్యాణ యోగం?

యడవల్లి హరిప్రసాద్
మద్రాసు నివి విశేషాలు

మామూలుగా మహాబలిపురానికో, కుటుంబంతో ఆకస్మికంగా పెళ్ళిప్రయత్నాలు ఆరంభిస్తుంటారు: కవిలం ఆ చాంటి ఆకర్షణలైనా గుర్తొచ్చారు ఇంక ఎన్ని యుగాలైనా ఈ దేశంలో వ్యవస్థ మారదన్నభయం వాళ్ళని వీడిస్తూ వుంటుంది. దీంతో పోల్చినప్పుడు నివీ వయసూ చాలామెరుగు ఒకవిధంగా.

వీటిలో ఎదుగుతున్న తారామణులు ''అన్నిదే పెళ్ళికేదుంది?'' అని వంత్తి లంచాక తల్లిదండ్రులు ఖరిస్తిన వరంలోనే వేసుకుంటాను. కొంతమంది తారలకు పెళ్ళి విషయమై వ్యక్తిగతమైన అభిప్రాయాలు చాలావరకు వాళ్ళ వాళ్ళ ఇళ్ళల్లో వున్నాయి అంటే అవి వుంటాయి. ఇలాంటి క్రాస్ లో పడేందువల్ల తర్వాత హఠాత్తుగా ఒక యువకుడ్ని పెళ్ళి చేసుకుంటానంటే ఎలా? మొదటి తగిన ఆర్థికవంతుడ్ని, మంచి వ్యక్తిత్వం గల వ్యక్తిని ఎన్నుకోవడానికి కావల్సిన అంగబలం వుంది. ఎందుకంటే ఇక్కడ ఎవరి ఇష్టాలు వారివి. ఎవరి అభిప్రాయాలు వారివి. ఎవరి ఆలోచనలు వారివి. ఎవరి ఆకర్షణలు వారివి. ఎవరి ఆకాంక్షలు వారివి. ఎవరి ఆశయాలు వారివి. ఎవరి ఆదర్శాలు వారివి. ఎవరి ఆవేశాలు వారివి. ఎవరి ఆవేదనలు వారివి. ఎవరి ఆనందాలు వారివి. ఎవరి ఆరాధనలు వారివి. ఎవరి ఆరాటాలు వారివి. ఎవరి ఆలోచనలు వారివి. ఎవరి ఆలోచనలు వారివి. ఎవరి ఆలోచన

ఉదయగిరి ఎస్టేట్స్
H.O. పొగతోట వెల్లూరు. ఫోన్ 4343
క్షాంకే ట్రంకుకాల్. దిగుమతిదారు
రాశి
సిమెంట్
నాణ్యతకు-మన్నికకు

పిఠాపురం పట్టణములో
మాకు సమ్మతమైన వారియు
ఒరిజినల్
N.B.C.
బాల్ బేరింగులకు
అతైజ్డ్ డీలర్:
సాధు నారాయణరావు & కో
వంకాయలపాడు 3929. నెల్లూరు 1

మద్రాసు- సివ ఆసిస్టెంట్
సిటీ సివిల్ కోర్టులో
UCOS No 8253 of 1982

అంబరం కామయ్యచెట్టి —ప్లెయింటిఫ్
బదవేడు వీరరామారెడ్డి ఆఁ మూడు
ఒక్కేరి వీరరామారెడ్డి —డిఫెండెంట్

వారి తనకు రావలసిన రూ|| 12,100-లు మొత్తం వడ్డీ ఖర్చులతో రాబట్టుకొనుటకు మిమ్మల్ని పై కోర్టులో దావా దాఖలు చేయవలసి వున్నది. సివిల్ ప్రొసీజర్ కోడ్ ఆర్డర్ నెం 37 రూల్ 1&2 C. P. C ప్రకారం పై కోర్టులో దావా దాఖలు చేయవలసి, 10-7-84 తేదీకి వాయిదా వేయబడి వున్నది. సివిల్ ప్రొసీజర్ కోడ్ ప్రకటన ప్రకారం మీరు గాని మీ తరపున వకీలు ద్వారాగాని పై కోర్టుకు హాజరై తెలియవలెను. లేదియడల మీ పరోక్షమున తీర్మానించబడును.

— వి. వీరయ్య
వారి అడ్వొకేటు

In the Court of the District Munsif, Gudur
O. S. No. 24 of 1984

Bet:
The State Bank of India by Branch Manager, Vidyanagar —Plaintiff
And
Mudi Parandama Reddy and others —Defendants

Suit Notice to the fourth Defendant, Chennur Chandra Reddy.

Whereas the above plaintiff has filed the above suit against you in this court for outstandings of loan advance, notice is hereby given to you that the above suit is posted to 9-7-1984 at 11 A.M. in the above court and that, if you fail to appear in person or by pleader and state your objections if any, the suit will be heard and decided in your absence.

—T.K. SRINIVASAN
Advocate for Plaintiff

జిల్లావార్తలు

(5 పేజి తరువ)

కోతపెట్టు వారి ఆచూకీగాని వారి గిన మోటరు తెలుసుకొని, అవసరమను తగిలి భద్రంగా మూలంకట్టి ది వెంకటగిరికి బి.పి.ఎస్. ఆర్టిల్లో తిప్పినందించారట. మూడునెలలైంది అని వెంకటగిరి రేసు; ఇప్పటిదాకా వాటి గాని అపరిమిత కనిపించలేదట. వాటిమీద తెనే చేక పెరిగిపోయున్నా, వాటి అపాయిటీ ఎందుట్లా వదిలేసిందో అంతుబట్టడం లేదు, తరిగా ఈకకంగం చేసేవ కాకి మరి కృష్ణకిశోర్ని వాళ్ళ దర్యాప్తు ప్రారంభించివున్నారు.

మొత్తమ్మీద పెద్దదగా కదిపి తే పాపాన్ని ఎవరు భరించాల్సివస్తుందో మాదాలి: అ ప ది వెంకటగిరి చేనేత వంశాలలో జరుగుతున్న తోపిడి, దగా అన్యాయాన్ని తెలియ్నగుతించి లోకానికి దర్యాప్తు చేయించడం అవసరం. అన్నినంశా ఉన్నా, ఇంత వహాయం జరుగుతున్న తరువాత్నా విడిచేసి చేనేతకార్మికుడి ప్రతినిమాత్రం అతుక అడాంతగానే నేంది, ఎవరు ఆలోచించేది?

వాకిటి శ్మశానం గొడవ

అత్మకూరు తాలూకా వాకిటి హరి జనులు తమ శ్మశానవాటిక పెంచా ల్సిందిగాను, దానికి తారిపర్చాల్సింది గాను చాలాకాలంనుండి అర్జీలు పెట్టు కోవడం, అప్పట్లో తాలూకా అధికారులు: వీరేనిమెళ్ళడం జరిగింది హరిజనులు కోరేదాని ఎంతవరకూ అలాలు, పారుదలకాల్వ గుండా పోతుందట: ఆ పొంద ఒకవిస్న రైతులు, గ్రామస్థులు ఇది అన్యాయ మంటూ ఒక అర్జీ పెట్టుకున్నారట. ఆ తర్వాత హరిజనులు తమకు ఆ స్థలం అక్కర్లేదు: పాతప్రదేశమే చాలు నంటూమరొక అర్జీ మనుకొన్నారట.

ఇదే అత్మకూరు తాలీదారు 'అంతా మీ ఇష్టమేనా' అంటున్నారని: హరి జనులు కోరిన ప్రదేశంయిస్తే గ్రామం మొత్తానికి ఇబ్బందివుతుందని: హరిజన వాడకు దక్షిణంగావున్న పొరంకోకు భూమియిస్తే ఎవరికీ ఇబ్బందివుండ దని గ్రామస్థులంటున్నారు. తాసిల్దారు రైతుల్ని విచారించకుండానే రిపోర్టునంపి నట్టున్నాడని వారు అండోళన చెందు తున్నారు. కలెక్టరమ్మకొక అర్జీకూడా పంపుకొన్నారట. ఆమె న్యాయం చేస్తుం దనే ఆశతో ఉన్నారు.

ం ం ం

వాకిటి రాకరిపోటీలు పామోలివ్ మూవె కె. టి. 10-50 కి అమ్మాల్సింది రు 11-50 కి అమ్ముతున్నారట, మొన్న 20 తేది కాయింట్ కలెక్టరు శ్రీ ఇ. వి. ఆర్. కృష్ణారావు వాకిటి వెళ్ళినప్పుడు ఏ ర్యా ము చేపట్టున్నారు. తాసిల్దార్ను తప్పిదేయమన్నారట. వాకిటిలో 116 మందికి ఇ టీ వ ల ఇళ్ళస్థలాలిచ్చారు. వాళ్ళు ఇళ్ళుకట్టుకోకుండా కూకామం దులు అదకాయిస్తుంటే, కా యిం ట్ కలెక్టరు వా ళ్ళను పిలిపించి మంద లించారు.

షార్ నాటకపోటీలు

శ్రీహరికోట షార్ రిక్రియేషన్ క్లబ్బు వారు 9 తేది నుండి 12 తేది వరకు వాకిటిలోటీ నిర్వహించారు. వి ష రి రోజున వినీవటపు మా ళ ప్ర సా ద్ బహుమతులిచ్చారు. ఒగోలు 'దర్పణం' ప్రథమబహుమతి, చిత్తూరు 'తా ర్కాణి' ద్వితీయ బహుమతి పొందాయి. దర్పణం దర్శ కుడు ఇ. మోహనరావు ఉ త్త మ న టి. ఆనందరావు ఉత్తమ బహుమతిని పొందారు. ఉత్తమ నటులుగా పి. రామ కృష్ణయ్య, ఉత్తమనటిగా శ్రీలక్ష్మి,(షా ఎ లెక్ట్రానిం) హాస్యనటుడుగా వినోద. ఎస్. ఎస్. మూర్తి, ద్వితీ ప నటుడుగా ది. వెంకట్ (పద్మవ్యూహం); ద్వితీయ నటిగా ఇందిర (చూస్తు); బాలనటుడుగా వారాయణరెడ్డి (నరుడుమిరో మళ్లీ పుట్టాలి), కాశ్రెక్టర్‌గా ఎం. శ్రీధర్ రావు (నరకం మనకెక్కడో లేదు) బహుమతులు పొందారు.

నాయుడుపేట అరెస్టులు

నాయుడుపేట తాలూకా ఏగువరియ పాతుగ్రామంలో రోయినెలలో దారా పీఠాస్వామి అనే హరిజనుడి యిల్లు తగలబెట్టివకేసులో ముద్దాయిలైన పొరలకూరు వ్యవసాయకూలి ఇ. టి. అక్కం వెంకటకృష్ణారెడ్డిని, జి. వ. హైస్కూలు టీచరు వర్రా వెంకటకృష్ణా రెడ్డిని కలెక్టరు నవ్వెంద్ చేశారు.

ఈ సంఘటనలో ఇళ్ళుపోయినవారికి గాయపడినవారికి వ హా యం అంద జేశారు.

అవీ ఇవీ

—అత్మకూరు డాక్టర్ వి. ఎన్. ఆర్. ఇండస్ట్రియల్ ట్రైయినింగ్ ఇన్‌స్టిట్యూట్ తృతీయ వార్షికోత్సవం 28 తేది జరిగింది. సిండికేట్ బ్యాంక్ సొసైటీ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ వి. కాంతారాం, ప్రభుత్వ జి. టి. ఐ. ప్రిన్సిపాల్ శ్రీ ఎం. రామలింగారెడ్డి కరపత్రాలు ప్రవంగించారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వి. సుందర రామిరెడ్డి బహుమతి ప్రదానం చేశారు. ప్రిన్సిపాల్ శ్రీ వి. మాలకొండయ్య స్వాగతం, కరెస్పాండెంట్ శ్రీ ఎ. శంకరయ్య వందనాలు చెప్పారు.

—దువ్వూరులో 21 తేది శ్రీ వి. సూర్య ప్రకాశరావు కొలాల్లో కొంతమంది ముస్లిములు దౌర్జన్యంగాదిగి వ ది వ ం శ నాశనంచేసి, చెట్లుకొట్టుకపోయారట గత నెలలో వేరచెట్లు కొట్టారట: దీనిమీద సూర్యప్రకాశరావు పోలీసులకు ఫిర్యాదు చేశారట. ఆ కతతో ఇప్పటికీదార్యాదికి తలపడినట్లున్నారు.

—ఇందుకూరుపేట తాలూకా కో దూ రు పాడురో వేమారు రామచంద్రారెడ్డికాల్లో 28 తేది రాత్రి దొంగలువడి ఆ ంధ్ర కరీదుచేసేవస్తువులు, కెమెరాలర్లను, వివేలు విగదుపోయినట్లుగారట. పంచిదొంగలు పొలాలమధ్య ఒకచోట్లు దొంగలంతా పాలుగా దొరికినట్లుంది.

మేము-మీరు

(1 పేజి తరువ)

ఉన్నాగాని. అత్మకూరుగాని సాధ్యమవే రుందా అని ప్రశ్నిస్తారు.

కాని శ్రీశ్రీని ఏమేరించాలంటే ఆలోచన మాత్రం ఏలోకానికీ లేదు. అసలు రాష్ట్రి మహాసభలు ప్రారంభంలోనే శ్రీశ్రీ మరణానికి వంతాపం ప్రకటించాము. ఐదు రోజుల సాంస్కృతిక ప్రదర్శనల్లో శ్రీశ్రీ గేయాలనే పాడాము ఒక ప్రత్యేకంగా అయన్ను మేమెప్పుడూ గౌరవిస్తాం.

ఎగ్గిరివల్లో శ్రీశ్రీ కా మ్మ లేమాట వాస్తవమే: కాని అది వారవాటువల్ల, సనివత్తిరివల్ల జరిగిందేతప్ప, శ్రీశ్రీపట్ల గౌరవంలేకకాదు. ఈ పొరపాటు ఆంధ్ర ప్రజానాట్యమండలి నిర్వాహకులందరిగాని, మార్క్సిస్టుపార్టీ, అరుద్రగారికీకాదు.

ఆ పోటీలు నేకరించింది అరుద్ర. వాటిని మాకు అందజేస్తూ, అవి అమ నేకరించేనాటికి శ్రీశ్రీ, కంఠంపాటి సీవి యార్ ప్రకటికివున్నాకని: అందుచేత వారి పొమ్మలు అందులో లేవని. ఇప్పుడు వాటిమీద మనమధ్య లేరుగనుక వారి పొమ్మలుకూడా నేకరించి ఎగ్గివిషయాలో పెట్టతందాగుండుందని అరుద్ర అన్నారు. అట్లానేచేస్తామని మాటయిచ్చి పోరోజు పెప్పాము కాని పరిస్థితిగట్ల అసూ పెరవేర్చలేకపోయాము. శ్రీశ్రీ పోతే కాదు: ప్రజానాట్యమండలి ని ర్మా ణ గా గరికపాటి రాజారావుగారి పోలో ప్రకటం కూడా మరచిపోయా. రెండో రో జు పెప్పాము. ఇదుగుంటి పొరపాట్లని రద్దు అసూ మేమేగాని. ఇది పూర్తిగా కర్తవ్యంగా జరిగినమాత్రంకాదు.

నెల్లూరు — ఉప్పుం బాలయ్య కార్యదర్శి ఆంధ్రప్రజానాట్యమండలి.

కోర్టు

(6 పేజి తరువ)

నష్టం వంభవించింది. ఇది అంతటితో వమసిపోతే పరేవుంది లేకుంటే ఈనష్టం ఇంకా విపరీతం కావచ్చు.

ఇటీవం గ్రుడ్లకు పెద్దగా రేటులేదు: పు మూరు ఒకనెలండి మంచిరేటు- వం ద గ్రు ల్లు రూ. 50-60 ది కాని మొ న్న టి వరకు సుమారెందంట్లో వోత్పత్తి పడిపోయింది: ఇప్పుడు ఈ వ్యాధులవల్ల వోత్పత్తి మంచిరెట్టివ్వది. అందువల్ల వోత్పత్తిపెట్లు గ్రుడ్లరేటు పెరి గినా లాభాన్ని పొందలేకపోయారు.

శ్రీ వివేకానంద టీచర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్
అల్లూరు, నెల్లూరుజిల్లా

W.P. No: 535/84 తేది 29-3-1984 హైకోర్టుతీర్పు (Judgement) ననుసరించి అనుమతిపొందిన పరిదేయమున పై విద్యా వంస్థలో 1984-86 విద్యావంవత్సరమున రెండవబ్యాచ్ (Batch)లో ప్రవేశము కోరు ఇంటర్‌లో ఉత్తీర్ణులైనవారు రూ 10/-ఓ మో.ం ద్వారా గాని వ్యయంగాగాని చెల్లించి దరభాస్తుఫారములుపొంది తే 14-7-84 లోగా తమ దరభాస్తులను పూర్తిచేసి పంపవలయును.

అల్లూరు తే 27-6-84 కరస్పాండెంటు

జి.వి. రమణారెడ్డి జూనియర్ కళాశాల
(స్విమ్మింగ్ పిల్లు ఎదురుగా)
దర్గామిట్ట, నెల్లూరు-4.

1984-86 విద్యాసంవత్సరమునకు కళాశా 27-6-84 వ వున: ప్రారం భింపబడినది, సీనియర్ ఇంటర్‌మీడియట్ తరగతులు జరుగుచున్నవి జూనియర్ ఇంటర్‌మీడియట్ నందు M. P. C. Bi. P C. C.E.C., H.E.C. గ్రూపులలో ప్రవేశము కలదు సెకండ్ లాంగ్వేజ్ హిందీ మరియు తెలుగు కలవు

దరభాస్తుదారులు 27-6-84 నుండి Rs. 5/- చెల్లించి వ్యయముగాగాని Rs. 5/- M.o. ద్వారాగాని దరభాస్తుపారమును కళాశాల ఆఫీసు నుండి పొందవచ్చును.

కరస్పాండెంటు
వై. సి రంగారెడ్డి బి.ఎ, ఎల్. ఎల్.బి., ఎం.ఎల్.సి.



నాటకచేరి

(4 వ పేజి తరువాయి)

కటక్ లో ఒర్నాటిమంచి 'శ్రీ యువతి' వెలువడింది అయిన రాశారు.

ఈ సర్వకాలంలో, బహుశా మద్రాసు నుంచే 'జ్ఞానోదయం' వెలువడి వుండాలి. 1838 లో గ్రాంథిక ఇంగ్లీషు తెలుగు సమ్మిళిత వెలువడే నాటికి ఈ పత్రిక ప్రతిరోజుగానే ఉండి ఉండాలి; లేకపోతే ఎడిటర్ అనే పదానికి అర్థవివరణ యివ్వడంలో మరేపత్రికనూ చెప్పకుండా 'జ్ఞానోదయమనే సమాచారపత్రిక'ను మాత్రం ఎందుకు ఉదహరించాల్సి వచ్చింది? అయ్యద్వారాపాదికి అమీలం దంగా ఇచ్చిన 19వ శతాబ్దంనాటి తెలుగు వార్తాపత్రికల పట్టికలోకూడా 'జ్ఞానోదయం' కనబడదు.

దిగవల్లి వెంకటశివరావుగారు 1835 నాటి సత్యదూతను తొలితెలుగుపత్రికగా పేర్కొంటూ, దానితర్వాత వృత్తాంతిని, వర్తమాన తరంగిణి తినవర్తమాని వగైరాలను వరుసగా చెప్పారు. గ్రాంథిక వివరం చెప్పేలో 'వారవార్త కౌముది' అనే పత్రిక ప్రస్తావనవుండిగనుక అది కొన్నాళ్ళు వెలువడుతుండవచ్చునన్నారు. అదే విధంగా 'జ్ఞానోదయం' ప్రస్తావనకూడా గ్రాంథిక ఏమి వున్నట్టేవుండిగనుక. అది కొంతకాలమో. ఎంతకాలమో వెలువడి వుండవచ్చునని ఆయన ఎందుకు ఊహించలేకపోయారు?

గ్రాంథిక ఇంగ్లీషు-తెలుగు సమ్మిళిత తొలిముద్రణ 1863 లో జరిగింది. అంటే అప్పటికి 'జ్ఞానోదయం' పత్రిక వెలువడుతూనైనా వుండాలి; లేక అంతకు ముందైనా వెలువడివుండాలి, పైగా దీన్ని గ్రాంథిక 'సమాచారపత్రిక'గా చెప్తాన్నారు. అంటే వర్తమానతరంగిణి వగైరాల లోరకలో వార్తలు వ్యాఖ్యలు సంబంధించే పత్రిక అయివుంటుందనుకోవచ్చు.

చిత్రమేమిటంటే, 'జ్ఞానోదయం' పత్రిక, వర్తమాన తరంగిణికి తర్వాతదే అయివుంటుందనుకొన్నా, వర్తమాన తరంగిణి శిథిలప్రతులైనా దొరుకుతున్నాయికానీ 'జ్ఞానోదయం' పత్రిక ఎక్కడా దొరుకుతున్నట్టులేదు. అట్లాగే 'వారవారకౌముది' కూడా!

ఇవి రెండేకాదు, చరిత్రకెక్కని తెలుగుపత్రికలు ఇంకా ఎన్నోఉంటాయి; ఉన్నాయికూడా. వాటిన్నిగూర్చి కూలంకషంగా పరిశోధన చేయాల్సిన అవసరం ఉంది. అసలు తెలుగు జర్నలిజం చరిత్రను పరిశోధించిన ప్రామాణికత, సమగ్ర పరిశోధనే ఇంతదాకా వెలువడలేదు. వెనకటికొక ఈగమ్మ ఇల్లు అలుక్కుంటూ అలుక్కుంటూ తన పేరు మరచిపోయిందట. తెలుగుపత్రిక పరిస్థితి కూడా దాదాపు అట్లాగే ఉంది. ఐతే ఆ ఈగ అంతటితో ఊర్కోకుండా ఇల్లిల్లూ తిరిగి చివరికి తనపేరు తెలుసుకొని కుదుటపడింది. తెలుగు పత్రిక అదీ చేయడంలేదు. అందువల్లనే దాని చరిత్రంటూ ఇంతదాకా ఏర్పడలేదు.

—గోపి

ఇల్లు అమ్మబడును

నెల్లూరుటౌను, సుబేదార్‌పేట కనకమహాలు సెంటరువద్ద మెయిను రోడ్డులో వుండు 15/802-Bలో గల యిల్లు కాంపౌండుగోడలు, కొంత కట్టబడిగలిగిన యిల్లు (రైనాడక్టరు ఇంటికి పడమరవైపు)

సంప్రదించండి

ఆర్ వెంకటస్వామి

C/o గిరి ఇంజనీరింగ్ కంపెని

16/606 సుబేదారుపేటరోడ్డు నెల్లూరు—1: ఫోను 3826

గవర్నమెంటు ప్రొఫెషనల్ ట్రైనింగ్ సెంటర్,

వాకాడు - నెల్లూరుజిల్లా

1) ఈ కేంద్రమునకు :

బీదవిద్యార్థులకు అనుకూలముగా ప్రభుత్వకార్యక్రమంత పాంకేతిక విద్యయందు శిక్షణ ఏర్పాటు కలిగించబడి వున్నది. ఈ కోర్సు పూర్తిచేసిన వారు ఐ.టి.ఐ.కె ఉయన్. చదువులకుగాని ఉద్యోగాలకుగాని వెళ్ళగల అవకాశమున్నది, 6వ తరగతినుండి మామూలు చదువుకూడా కొనసాగించవచ్చును

2) ప్రవేశార్హతలు :

11 సంవత్సరములనుండి 14 సంవత్సరముల వయస్సుకలిగి 6వ తరగతి ఉత్తీర్ణులైయుండిగాని, 6,7 తరగతులు చదివి ఆర్థిక పరిస్థితులవల్ల గాని, విద్యయందాసక్తి లేనందునగాని పై చదువులు చదవలేనివారు,

3) శిక్షణ :

ఈ శిక్షణ కాలము 3 సంవత్సరములు, ఫిటింగ్, వడ్రంగము, మౌల్డింగ్, వెల్డింగ్, షీట్‌మెటల్, సింపుల్ టర్నింగ్, మరియు కమ్మరము అను 7 వృత్తులయందు అనుభవంగల ఉపాధ్యాయులతో శిక్షణనొసగబడును, తెలుగు, ఇంగ్లీషు, సాంఘికశాస్త్రము, సామాన్యశాస్త్రము, గణితశాస్త్రము విద్యలయందుకూడా శిక్షణ యివ్వబడును,

4) దరఖాస్తు ఫారం :

1) విద్యార్థి పూర్తిపేరు : 2) తండ్రి లేక సంరక్షకుని పేరు ; 3) విలాసము ; 4) సంవత్సర ఆదాయము : 5) విద్యార్హతలు : 6) పుట్టినతేది : 7) చదువు మానుకొనుటకుగల కారణములు ; 8) దరఖాస్తుదారుని సంతకము ;

పై అర్హతలుగల విద్యార్థుల వివరములు తెల్లకాగితముపై, పై విధముగా దరఖాస్తు తే 15-7-1984 ది లోపల, గవర్నమెంట్ ప్రొఫెషనల్ ట్రైనింగ్ సెంటర్, హెడ్‌మాస్టరు, వాకాడుకు పంపవలెను. సెలెక్షన్ కమిటి నిర్ణయించిన తేదీన ఇంటర్‌వ్యూకు స్వంత ఖర్చులతో హాజరు కావలెను,

నేదురుమల్లి విజయభాస్కరరెడ్డి

కరస్పాండెంటు

రైతులోకం

(4 వ పేజి తరువాయి)

తరకపోయి దిగుబడి తగ్గుతుంది తప్ప, అసలు పాలు పోయకుండదమనేది జరగదు. ఇక మిగిలింది ఆ రకం మన వాతావరణానికి, లేదా ఆ అదనుకు అనువైనది కాకుండా వుండాలి.

ఎ.డి.ఎ గా వుండిన శ్రీ రాజేంద్ర ప్రసాద్ మాత్రం తాను స్వయంగా పోయి చూచి కారణం ఏమిటైంది చెప్తానన్నారు. వరి పరిశోధనాలయం శాస్త్రజ్ఞులు కూడా దీన్నిగూర్చి పరిశోధన జరపటం బాగుంటుంది.

ఇందుకూరుపేట తాలూకా గుండ్లపాలెంలో ఒకరైతుకూడా ఇదే 7575 వరిరకం ఏడు ఎకరాలలో సాగుచేసి దగాపడ్డాడు; ఒక్కగింజకూడా పాలుపోయలేదట.

అసలు కొత్తరకాలను రైతుకు ఇచ్చేటప్పుడు వాటినిగూర్చిన వివరాలను వ్యవసాయ శాఖాధికారులు తెలిసికోవడం రైతుకు చెప్పడం జరగాలి. కాని వాళ్లు ఆ పని చేయడంలేదు. ఉద్యోగంకోసం కాకపోయినా తమ పరిజ్ఞానాన్ని పెంచుకోవడంకోసమైనా తెలుసుకోవాలనే ఆసక్తి వ్యవసాయశాఖవారికి వుండడంలేదు. కొందరువ్యవసాయశాఖాధికార్లకైతే రైతులకుండే విషయపరిజ్ఞానం, అనుభవంకూడా వుండడంలేదు. అట్లా రోజురోజుకు దిగనాస్తి అయిపోతున్నది వ్యవసాయశాఖ.

1982 లో అనుకుంటాను; మిసీ శీట్‌లో రెండు రకాలిద్వారు రబీకో ఒకటి వరిగ్గా తొంభైరోజులకే కోతకు వచ్చింది; ఇంకొకటి 130.60 కంటే కొత్త ఆలస్యంగా కోతకువచ్చింది. రబీలో 90 రోజులకు కోతకువచ్చిన రకాల్ని ఎడగారులోవేస్తే 150-160 రోజులు తీసుకున్నది. అట్లా ఎందుకు జరిగింది అధ్యయనంచేసి చెప్పమని అడిగితే అతీగతీలేదు; అభరుకు ఆ పైరును వచ్చిచూచిన నాథుడుకూడాలేదు. రిసెర్చికి సంబంధించి వ్యవసాయంలో విప్లవమే వచ్చింది; వ్యవసాయశాఖ మాత్రం దిగనాస్తిగావుంది. ఆ సంగతి రోసిండ్ల రాధాకృష్ణారెడ్డిగారు చేసిన 7575 కు సంబంధించి వ్యవసాయశాఖాధికారులు సమగ్రంగాపరిశీలనజరిపి వివరాలుపత్రిక ద్వారా రైతులకందించగలరనిఆశిస్తాము

సినిమా

(9 పేజి తరువాయి)

కాగా మరొక విషయాన్ని ఇక్కడ చెప్పాలి. ఆ దర్శకుడి సహకారం లేనంతమాత్రాన త్యాగరాజు తన తెలుగు చిత్ర నిర్మాణాన్ని మానుకోడు, తెలుగు సినీ ప్రవేశాన్ని విరమించుకోడు. మరొక దర్శకుడిని ఎన్నుకుంటాడు. ఉదాహరణగా ఒకసంగతి. కోదండరామిరెడ్డి మంచి ప్రతిభావంతుడు అయినా తొలి చిత్రం అవకాశం లభించినంతవరకు అతడు తీసుకురాలేకపోయింది. నిర్మాత క్రాంతికుమార్ తను కొన్న ఒక కథని అలాగా సినిమాగా నిర్మించి విడుదలచేస్తే మంచి విజయం లభించగలదు అనుకున్నాడు. కనీస ప్రతిభ తీరు బడివున్న దర్శకుడికోసం అన్వేషించాడు. కోదండరామిరెడ్డి కలవడ్డాడు గతంలో ఆ సంస్థ చిత్రాలకు అసోసియేట్‌గా పనిచేసివున్నాడుగూడాను. ఆ కాంబినేషన్లో వెలువడింది 'న్యాయం కావాలి' చిత్రం. డైరెక్టర్‌గా కోదండరామిరెడ్డి రాజపథంలోకి వెళ్ళాడు.

కనుక ఎవరూ ఎవరి విజృంభణనీ అడ్డుకోలేరు. అడ్డుకోటానికి ప్రయత్నిస్తే స్థితిగతులు తారుమారవుతాయి. కొత్త ప్రతిభావంతులు రంగంలోకి వస్తారు. పరిస్థితులు కోరుతున్నాయి అట్లాంటి మార్పుని.

తారలు - పెళ్లిళ్లు

(9 వ పేజి తరువాయి)

హీరోయిన్‌గాని సహనటిగాని వాళ్ళు సంపాదన అంతా ఆ పెద్దల చేతుల్లోకే వస్తుంది. నల్లధనం దాచటం వడ్డీలు వగైరాలన్నీ వాళ్ళే చూసుకుంటుంటారు, అట్లా బయటకి చూపని ధనం మిక్కుటంగా పోగవుతుంటుంది. దాన్ని ఏదో రూపంలోకి తమకి పనికొచ్చేట్టు మార్చుకోవడదాలి. వాటి అనుపానులన్నీ ఆ పెద్దల కనుసన్నల్లో వుంటాయి సంపాదించే నటీమణులకుగూడా వాటిన్నిగూర్చి పూర్తిగా తెలియదు. తమదంటూ ఎట్లాంటి శ్రమా లేకుండా పొంగి పొరలుతున్న ఈ సంపద ఆ పెద్దల్ని బాగాకవ్విస్తుంది. బినామీలెక్కల్లో దాచేదానికన్నా వైట్‌లో చూపించేదానికన్నా మించిన కరెప్షని ఖర్చులేని వరదాలు తీర్చుకోవాలన్న పిచ్చిబుద్ధి పుడుతుంది. అందరూ అట్లాంటి వాళ్ళు అనికాదు. అట్లాంటి కొందర్ని గురించి చెబుతున్నాము.

నలభైఏళ్ళు దాటిన తార తల్లి పదహారేళ్ళ నవయువ్వని వ్యాపారంలోకి వస్తుంది. నడివయస్సుదాటిన ఆ పెద్దాయన పైలా పచ్చీసు అయిపోతాడు. నవప్రేమికుల్లా సరదా సాగరంలో ఈదులాడుతుంటారు. ఖరీదైన అర్చుకి సకల వ్యసనాలకు అలవాటు పడిపోతాడు.

ఈపరిస్థితులలో యువతారకు పెద్దల అలనాపాలనా కరువవుతుంది; మనిషికి మనిషికిమధ్య డబ్బులావాదేవీలు నగ్నంగా వర్తించి. అప్యాయత ఆదరణ వగైరా మానవ సంబంధాలు కనుమరుగవుతాయి. ఎంతకాలం ఇట్లా బ్రతుకుతుంది? ఎంతవాత్రైనా ఆమెకూ ఒక మనస్సుంది, శ్రీసహజమైన కోరికలున్నాయి ఈ మానసిక స్థితిలో 'తనవాడు' కావాలనుకోవడం అసహజమేమీకాదు. ఐతే అతనికి ఆమెమీదనేకాదు. ఆమె ఆస్తిపాస్తులమీదకూడా హక్కు ఏర్పడుతుంది. అప్పుడు అంతదాకా సర్వ హక్కులూ అనుభవించిన తల్లిదండ్రులనేవారు ఉత్త వారు కావల్సివస్తుంది. అందుకే మరి దేన్నయినా అందుబాటులో ఉంచుతారు కానీ, పెళ్ళిగూర్చి, ఆలోచన కూడా రానివ్వకుండా జాగ్రత్తపడతారు.

ఐతే ఈ తారాకన్యలు కూడా తక్కువేమీ తినలేదు. ఎవరికీ ఎటువంటి అనుమానమూ కలగకుండా, పెళ్లి మాటెత్తితేనే ఎంతో అనాసక్తంగా, పెద్దలు గీచిన గీటుదాటని బుద్ధిమంతుల్లాగా కనపడ్తారు కడకు అన్నిపరిస్థితులు అనుకూలించిన తర్వాత ఒక శుభముహూర్తాన అందర్ని ఆశ్చర్యంబుధిలో ముంచేస్తూ నూమ్మంటూ పెళ్లాడేసి సంచలనం సృష్టిస్తారు.

త్వరలో కొంతమంది తారాకన్యలకు పెళ్ళిళ్ళు రాబోతున్నాయి. ముందుగానే ఆశీర్వదిస్తాం మనం.

కర్ణ ఏజెన్సీస్

నెల్లూరు ఫోన్: 4343

స్టాకిస్టు:

కోరమాండల్ సిమెంట్

నిర్మాణానికి పటుత్వానికి సాటిలేనిది

నెల్లూరుకే గర్వకారణం

ఆటోమాటిక్ జెరాక్స్

మీ సర్టిఫికేట్లు, డాక్యుమెంట్లు బ్లూ ప్రింట్ వగైరాలను మీరు యిచ్చినవెంటనే మేముక్రొత్తగా ప్రారంభించిన ఆటోమాటిక్ జెరాక్సునందు కాపీలు తీసి యివ్వగలము.

జెరాక్స్

రాధాథియేటరు ఎదురు-నెల్లూరు

నెల్లూరు సబార్డినేటు జడ్జి కోర్టులో

O. S. 143/83

పంజాబ్ నేషనల్ బ్యాంకు, నెల్లూరు

—వాది

1. యమ్. సత్యనారాయణ

2. యస్ సత్యనారాయణ —ప్రతివాదులు

To.

1. యమ్ సత్యనారాయణ - తండ్రి వెంకయ్య, బాలాజీనగరులో వ్యాపారం. లక్ష్మీపురం. నెల్లూరు. నివాసం.

2. యస్. సత్యనారాయణ, వవరాకుంటోట. నెల్లూరు.

పై 1. 2 ప్రతివాదులకు దావానోటీసు

ఈ దావా పరిష్కారము మొత్తమును రాబట్టుకొనుటకు గాను వాది మీ మీద దావా చేసినందున సదరు దావాలో మీకు నోటీసు కు గాను తే 18.7.1984 ది వాయిదా వేయబడియున్నది. కావున మీకుగల ఆక్షేపణలను ఆరోజు వుదయం 10 గంటలకు స్వయంగాని, వకీలుద్వారాగాని పై కోర్టుకు హాజరై కోర్టువారితో మనవి చేసుకోవలసినది, లేనియెడల సదరుదావా మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియచేయడమైనది.

వాయిదా తేది 18-7-1984

—సర్వేపల్లి మల్లికార్జునశర్మ

వాది అడ్వకేటు



లలితాశంకర్ ఫిలింస్

16/782 నాగులమిట్టరోడ్డు :: నెల్లూరు

ఫోన్స్ : నెల్లూరు 3916 - మద్రాసు : 423548

చతుర్థ వార్షికోత్సవం 2-7-1984

మా సంస్థ దిగ్విజయంగా నాలుగు సంవత్సరములు పూర్తిచేసుకొని ఐదవ సంవత్సరముతో అడుగిడుతున్న శుభసందర్భంలో మాకో సహకరించిన ఎగ్జిబిటర్లకు, మాకు హిట్ చిత్రాలను అందిస్తున్న నిర్మాతలకు, మా పురోభివృద్ధికి ఆదినుంచి చేయూత నిస్తున్న డాక్టర్ డి. శ్రీనివాసులురెడ్డిగారికి, మా సంస్థ ఏర్పాటుకు మూలపురుషుడు పూజ్యులు స్వర్గీయ అల్లారెడ్డి శంకరరెడ్డిగారికి

మా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనములతో

-డి. కమలాకరరెడ్డి ప్రొప్రయిటర్

28-6-84 నుండి నెల్లూరు:సుందరీమాక్స్, కావలి:లక్ష్మీథియేటర్, కందుకూరు:రాజ్‌మహల్‌లో దిగ్విజయంగా ప్రదర్శింపబడుతున్న

మహానగరంలో మాయగాడు

చిరంజీవి
విజయశాంతి

త్వరలో ఎ.వి.యం. ప్రొడక్షన్స్ నాగు చిరంజీవి, రాధ

అజంతా వారి "అందరికంటే మొనగాడు" కృష్ణ, జయసుధ.



సంస్మరణ

మా ఆప్తుడు. మా అభివృద్ధికారకుడు, ఆజన్మాంతం మరచిపోలేని మా

మన్నెం వెంకటనరసారెడ్డిగారు

స్వర్గస్తులై 5-7-1984 తేదికి సంవత్సరం పూర్తవుతుంది.

వారి ప్రథమ వర్ధంతి సందర్భంలో

వారిని సంస్మరిస్తూ, దైవ సాన్నిధ్యంలో వారి ఆత్మకు శాంతి కలుగాలని ప్రార్థిస్తూ, వారికి భక్త్యంజలి ఘటిస్తున్నాము.

కుమారులు: యం. కె. కిషోర్ - సతీష్.

కుమార్తె, అల్లుడు : వి. శిరీష - సురేష్‌రెడ్డి.

సోదరులు : యం. రాజమోహన్‌రెడ్డి అండ్ బ్రదర్స్.

బావమరుదులు : పి. చంద్రశేఖర్‌రెడ్డి అండ్ బ్రదర్స్. మామ: పి. బలరామరెడ్డి.

Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, Thipparajuvari Street Nellore - (A. P.)